ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739
# తెలుగోడు
EENAATI TELUGODU.. Telugu Daily
https://www.eenaatitelugodu.com
సంపుటి-1 | సంచిక - 16 | మంగళవారం 14 అక్టోబర్ 2025 | పేజీలు - 10 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +


మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...
బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

## దేవతల రాజధానికి మించి ఏపీ
# రాజధాని అమరావతి

- రాజధాని రైతన్నల త్యాగాలు మరువలేం
- వారి సమస్యలను పరిష్కరించే బాధ్యత నాదే...
- భవిష్యత్ తరాలకు ఆదర్శంగా రాజధాని
- ప్రపంచంలోనే అత్యాధునిక నగరిగా అమరావతి
- సిఆర్‌డీఏ కార్యాలయ ప్రారంభంలో సిఎం..


ఏపీ సీఆర్‌డీఏ కార్యాలయాన్ని చూపిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు

**అమరావతి, అక్టోబర్ 13**

**దే**శంలోనే కాకుండా ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అత్యద్భుత నరగంగా అమరావతి రాజధాని నిర్మాణం కాబోతున్నదని సిఎం చంద్రబాబు అన్నారు. దేవతల రాజధాని అమరావతి ఎలా ఉంటుందో కానీ, మన రాజధాని అమరావతి అంతకుమించి ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇది కేవలం రాజధాని మాత్రమే కాదని, మనభవిష్యత్ ఆశలకు తార్కాణంగా ఉంటుందన్నారు. అలాగే రాజధాని అమరావతి ప్రాంత రైతుల త్యాగాలను ఎప్పటికీ మరువనని సీఎం చంద్రబాబు అన్నారు. భూములు ఇచ్చిన రైతుల అవస్థలు చూశానని.. రోడ్డెక్కి ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. రాజధాని ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు.

మిగతా 2లో

## మెరుగైన వసతులతో
# సంక్షేమ హాస్టళ్లు

- టెక్నాలజీ ద్వారా విద్యార్థుల భోజనం క్వాలిటీ చెకింగ్
- హాస్టళ్లలోని అన్ని విభాగాల వ్యక్తులకు ఫేస్ రికగ్నేషన్
- హాస్టల్ వ్యవస్థలో జవాబుదారీతనం రావాలి
- అధికారులతో సమీక్షలో తెలంగాణ సిఎం రేవంత్


అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ అక్టోబర్ 13**

రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పూర్తిస్థాయి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో అకౌంటబిలిటీ ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. హాస్టళ్లలో విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని పూర్తిగా ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ పరిధిలోకి తీసుకురావాలన్నారు. సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమిక్ష నిర్వహించారు. వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారుల తో

మిగతా 2లో

- యుద్ధ విరమణ వేళ ఇజ్రాయిల్‌లో ట్రంప్ పర్యటన
- పార్లమెంటులో ప్రసంగం.. స్వాగతించిన ఎంపీలు..
- ప్రధాని నెతన్యాహుకు ట్రంప్ అభినందనలు..



2లో

## ఆంధ్రప్రదేశ్‌లో పోలీస్ శాఖను
# మూసివేయడం మంచిది

పరకామణి విచారణ సందర్భంగా ఏపి హైకోర్టు ఆగ్రహం




2లో

# ఓట్ చోరీ వ్యాఖ్యలపై విచారణ

- పిల్‌ను తిరస్కరించిన సుప్రీం ధర్మాసనం..
- ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించాలని ఆదేశం..

2లో



## జోరుగా సిఎం చంద్రబాబు
# కమీషన్ల దందా

- సీఆర్‌డీఏ భవన నిర్మాణంలో భారీ అవినీతి..
- రెట్టింపుకు మించి నిర్మాణ వ్యయం..
- అమరావతి పేరుతో సిఎం రియల్ దందా..
- మండిపడ్డ వైసీపీ మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు.

**తాడేపల్లి, అక్టోబర్ 13 :**

దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యంత భారీ వ్యయాలతో అమరావతిలో ప్రభుత్వ భవనాలను నిర్మించడం వెనుక సీఎం చంద్రబాబు దండుకుంటున్న కమీషన్ల దందా దాగి ఉందని వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మండిపడ్డారు. తాడేపల్లి వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఎంతో గొప్పగా ప్రారంభించిన సీఆర్డీఏ భవన నిర్మాణ వ్యయాన్ని చూస్తేనే ఎంత భారీ అవినీతి దీనిలో ఉందో అర్థమవుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏకంగా చదరపు అడుగు రూ.11,0002.64 చొప్పున దాదాపు రూ.338.14 కోట్లతో సీఆర్డీఏ భవనాన్ని నిర్మించారని, దేశంలోని అత్యంత ఖరీదైన నగరాలుగా ఉన్న బెంగుళూరు, ముంబై వంటి చోట్ల, స్టార్ హెూటళ్ళే చదరపు అడుగు గరిష్ఠంగా రూ.4500లకే

మిగతా 2లో


మీడియా సమావేశంలో మల్లాది విష్ణు

# నకిలీ మద్యం సూత్రధారి జోగిరమేష్

- ఆయన కనుసన్నల్లోనే మద్యం తయారీ
- తంబళ్లపల్లిలో బాబుపై బురదజల్లే యత్నం
- తనను ఆస్ట్రేలియాకు పంపి లీకులిచ్చిన జోగి
- నిందుతుడు జనార్ధన్‌రావు సంచలన వీడియో విడుదల

వివరాలు 2లో



# దేవతల రాజధానికి మించి ఏపీ రాజధాని

(మొదటి పేజి (తరువాయి)

అమరావతిలో సీఆర్డీఏ కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించిన అనంతరం సీఎం మాట్లాడారు. ఇవాళ చాలా ఆనందంగా ఉంది. మొదటిగా సీఆర్డీఏ భవనం ప్రారంభమైంది. తొలిసారి ల్యాండ్ పూలింగ్ కింద భూములిచ్చిన చరిత్ర అమరావతి రైతులది. రాబోయే రోజుల్లో ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు వస్తాయి. రాష్ట్ర విభజన జరిగినప్పుడు రాజధాని
కూడా లేని పరిస్థితిలో విభజన జరిగింది. రాజధాని ఎక్కడో చెప్పకుండా అప్పటి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన చేసింది. రాష్ట్ర భవిష్యత్తుకు ఉపయోగపడేలా.. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా నిర్మించాలని ఆనాడు నిర్ణయం తీసుకున్నాం. విజయవాడ-గుంటూరు మధ్యలో రాజధాని ఉంటే బాగుంటుందని నిర్ణయించాం. అప్పటికే ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ తయారు చేశాం. రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. ప్రపంచ చరిత్రలో ఇంత పెద్ద మొత్తంలో భూసమీకరణ జరిగింది ఒక్క అమరావతిలోనే. గతంలో హైటెక్ సిటీ నిర్మించినప్పుడు నా విజన్ చెబితే అవహేళన చేశారు. హైదరాబాద్‌లో 5 వేల ఎకరాల్లో ఎయిర్‌పోర్టు నిర్మించాం. ఎయిర్‌పోర్టుకు భూమి ఇవ్వాలని ఆనాడు కోరితే రైతులు వెంటనే ఇచ్చారు. అక్కడ భూములు కొన్నవారు బ్రహ్మాండంగా బాగుపడ్డారని చంద్రబాబు అన్నారు. ఇప్పుడు ఇక్కడి రైతులు కూడా బాగుపడతారని హామీ ఇస్తున్నానని అన్నారు. రాజధాని రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ముగ్గురికి చంద్రబాబు బాధ్యతలు అప్పగించారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్‌కు అప్పగిస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఏ సమస్య ఉన్నా ఈ ముగ్గురు నేతలతో చెప్పి పరిష్కరించుకోవాలని సూచించారు. నేతలు సైతం తరచూ రైతులతో సమావేశాలు నిర్వహించాలని సీఎం ఆదేశించారు.రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి రాజధాని లేకుండా రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాజధాని ఎక్కడ పెట్టాలో నిర్ణయించడానికి నాడు కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కమిటీ వేసిందని తెలిపారు. రాజధాని ఎక్కడ పెట్టాలనే అంశాన్ని కూడా చెప్పకుండా విభజన చేశారని.. రాజధాని కోసం జాగా కూడా లేని పరిస్థితుల్లో రాష్ట్ర విభజన చేశారని అన్నారు. రాజధాని విషయంలో నాటి యూపీఏ ప్రభుత్వం లేనిపోని పంచాయితీ పెట్టిందని విమర్శించారు.రాష్ట్రం మధ్యలో రాజధాని పెడితే అందరికీ బాగుంటుందని ఇక్కడ ఏర్పాటు చేశామని చెప్పారు. బెస్ట్ రాజధాని నిర్మిస్తున్నామని... గ్రీన్ ఫీల్డ్ రాజధాని నిర్మిస్తున్నామని వెల్లడించారు. రాజధాని నిర్మాణానికి భూమి కావాలని.. ప్రణాళికలకు అనుగుణంగా రాజధాని నిర్మించగలరా అని అనుమానపడ్డారని అన్నారు. సైబరాబాద్ నిర్మించిన అనుభవంతో అమరావతి నిర్మాణం ప్రారంభించామని.. భూమి కోసం ఎదురు చూస్తున్న సమయంలో అమరావతి రైతులు తనకు దారి చూపారని సీఎం వెల్లడించారు. రైతులు ఐదు సంవత్సరాలు ఇబ్బందులు పడ్డారని.. రాజధాని వేశ్యల ప్రాంతమని మాట్లాడారని.. ఎడారి, స్మశానం అన్నారని మండిపడ్డారు. ఇంత మంచి ప్రాంతం ఎక్కడా ఉండదన్నారు. 30, 40 లక్షల




అమరావతిలో సీఆర్‌డీఏ కార్యాలయాన్ని ప్రారంభించిన సీఎం

ఎకరాలు సాగు చేసే నది కృష్ణా నది ఇక్కడ పారుతోందని, ప్రపంచంలో ఎక్కడా లేని సిటీ అమరావతి అని తెలిపారు. ఇక్కడ గ్రీనరీ అద్భుతంగా వస్తుందని.. ఇక్కడ బ్లూ , గ్రీన్ సిటీగా అమరావతి ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతంలో జరిగిన తప్పుకు మీరు, నేను, రాష్ట్ర ప్రజలు ఎంత అనుభవించారో చూశారు. ఇకపై ఎన్‌డీఏ ప్రభుత్వం శాశ్వతంగా ఉండాలి. అమరావతి కన్నా విశాఖ ముందుకు వెళుతోంది. అమరావతికి శంకుస్థాపన సమయంలో పవిత్ర ప్రాంతాల నుంచి మట్టి నీరు తెచ్చారు. పార్లమెంట్ మట్టి, యమునా నది నీటిని ప్రధాని తెచ్చారు. అందుకే అమరావతి నిలిచింది. రైతులను నేను మరిచిపోను.. మరిచిపోతే త్యాగాన్ని మరిచిపోయినట్టే' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతి నిర్మాణంతో ఆదాయం సృష్టిస్తుందన్నారు. హైదరాబాద్ ఇప్పుడు తెలంగాణకు 70శాతం ఆదాయాన్ని సమకూరుస్తోందని అన్నారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశాఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# మెరుగైన వసతులతో సంక్షేమ హాస్టళ్లు.. రేవంత్

(మొదటి పేజి (తరువాయి)

కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు.
బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ విభాగాల పనితీరు, పథకాల అమలుపై ఈ సమావేశంలో చర్చించారు. విద్యార్థులకు అందించే భోజనం క్వాలిటీ చెక్‌కు టెక్నాలజీని ఉపయోగించుకోవాలని.. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, పుస్తకాలు వారికి చేరుతున్నాయో లేదో ధ్రువీకరించాలని తెలిపారు. మౌలిక వసతులకు సంబంధించి ప్రతీ హాస్టల్‌లో పరిస్థితులపై పూర్తిస్థాయి డేటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని.. ఇందుకు అవసరమైన టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచనలు చేశారు సీఎం. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలన్నారు. ఇందుకు సంబంధించి ఏరియలవారీగా హాస్టళ్లను సమీపంలో ఉన్న మెడికల్ కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌తో లింక్ చేయాలని ఆదేశించారు. తరచూ హాస్టళ్లను సందర్శించి హెల్త్ చెకప్స్ చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి.. ప్రతీ నెలా గ్రీన్ ఛానల్‌లో నిధులు అందించేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పూర్తి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో జవాబుదారీతనం కనిపించాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతను సాంకేతిక పరిజ్ఞానంతో తనిఖీ చేయాలన్నారు. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి హాస్టల్‌లో మౌలిక సదుపాయాలపై పూర్తి స్థాయి డేటాను సాంకేతిక పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో



సమావేశానికి ముందు సిఎం రేవంత్‌ను సత్కరిస్తున్న అధికారులు

అప్‌డేట్ చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలని, హాస్టళ్లను సమీపంలోని వైద్య కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు అనుసంధానం చేయాలని సీఎం సూచించారు. అధికారులు తరచూ హాస్టళ్లను సందర్శించి ఆరోగ్య తనిఖీలు చేయాలని దిశానిర్దేశర చేశారు.

# జోరుగా సిఎం చంద్రబాబు కమీషన్ల దందా

(మొదటి పేజి (తరువాయి)

నిర్మిస్తున్నారని గుర్తు చేశారు. అంచనాలను పెంచడం, అందులో తమ వంతు ముడుపులను అందుకోవడం సీఎం చంద్రబాబుకు అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు. సీఆర్డీఏ నూతన భవనం గురించి చెప్పుకోవాలంటే... అప్పుచేసి పప్పు కూడు, జనానికి క్షవరం. రెట్టింపునకు మించి నిర్మాణ వ్యయం. దేశంలోనే ఎక్కడా లేని విధంగా అమరావతి పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని సీఎం చంద్రబాబు చేస్తున్నారేందుకు ఈ సీఆర్డీఏ భవనమే పెద్ద ఉదాహరణ. తొలిగా హెచ్ది పేరుతో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలు ఈ భవనం నుంచే పనిచేస్తాయని చెబుతున్నారు. సీఆర్డీఏ భవనంలో ఏ విభాగాలు పనిచేస్తాయి, అందులో ఎంత మంది ఉద్యోగులు ఉన్నారు, ప్రస్తుతం వందల కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ భవనాన్ని పూర్తిస్థాయిలో వినియోగిస్తున్నారంటే సరైన సమాధానం లేదు. రాజుల సొమ్ము రాళ్ళ పాలు అనే సామెతను తలపించేలా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ప్రజల సొమ్ముతో అవసరానికి మంచిన సామర్థ్యంతో, రెట్టింపు అంచనాలతో భారీ భవనాలను నిర్మించి, తమ ఘనతగా చాటుకోవాలని చూస్తోంది. అనుత్పాదక వ్యయంగా ఈ భవనాల వల్ల ప్రభుత్వానికి ఎటువంటి ప్రయోజనం ఉండదు. పైగా దీని నిర్వహణ కోసం అత్యధిక వ్యయాన్ని భరించాల్సిన పరిస్థితి కూడా ఎదురవుతుంది. లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న భవనాల నిర్వహణకు ఎంత ఖర్చు చేయాల్సి ఉంటుందో తెలియదా? దీనివల్ల ప్రభుత్వంపై భారం పడదా?

**చంద్రబాబు కమీషన్ల దందా**

అంతర్జాతీయ ప్రమాణాలతో అమరావతిని నిర్మిస్తామని చెబుతున్న సీఎం చంద్రబాబు దీనిని అత్యంత విలాసవంతమైన, ఖరీదైన వ్యవహారంగా మార్చేశారు. అందుకే దేశంలో భవనాలు, రోడ్ల కోసం ఎక్కడా లేని విధంగా భారీ వ్యయాన్ని కేటాయిస్తున్నారు. అంచనాలు విపరీతంగా పెంచేస్తున్నారు. అప్పులు చేసి రాజధాని పేరుతో భవనాలు నిర్మిస్తున్నారు. భవిష్యత్తులో ఈ రుణభారాన్ని ప్రజల నెత్తిమీద రుద్దుతున్నారు. ప్రతిసారీ తాను గొప్ప విజనరీనీ అని చెప్పుకునే చంద్రబాబు కేవలం తన కమీషన్లను పెంచుకోవడానికే, ఈ తరహాలో అంచనాలను పెంచి భారీ నిర్మాణాలను చేపడుతున్నారు. 2016లో ఇదే తరహాలో వెలగపూడిలో రూ.1150 కోట్ల వ్యయంతో 6 లక్షల చదరపు అడుగుల్లో తాత్కలిక సచివాలయాన్ని నిర్మించారు. ఇప్పుడు శాశ్వత సచివాలయం, హెచ్ది కార్యాలయాల కోసం 52,90,426 చదరపు అడుగులతో నిర్మాణాలకు సిద్దమయ్యారు. ఈ భారీ భవనాలు, టవర్స్ కోసం రూ.4688.82 కోట్లు ఖర్చు చేస్తూ, ఇప్పటికే కాంట్రాక్టర్లకు పనులు అప్పగించారు. సచివాలయంలో ఎక్కువలో ఎక్కువ మూడు వేల మంది పనిచేస్తుంటారు. వారి కోసం ఇన్ని లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణాలు అవసరమా? రాజధాని నిర్మాణం ముసుగులో సీఎం చంద్రబాబు చేస్తున్న దందా ఇది అని అర్థమవుతోంది.ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణానికి మాత్రం నిధులు లేవా?ఈ రాష్ట్రంలో పేద విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేసేందుకు సీఎంగా వైఎస్ జగన్ పదిహేడు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను తీసుకువచ్చారు. వాటిని పూర్తి చేయడానికి అవసరమైన నిధులు లేవంటూ, వాటిని ప్రైవేటు వారికి అప్పగించేందుకు ఈ కూటమి ప్రభుత్వం తెగబడింది. ఒకవైపు రాజధాని ప్రాంతంలో విలాసవంతమైన భవనాలను వందల కోట్లతో అప్పులు చేసి మరీ నిర్మిస్తున్న ఈ ప్రభుత్వానికి, పేదలకు ఉపయోగపడే వైద్య కళాశాలలకు, దానికి అనుబంధంగా నిర్మించాల్సిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు మాత్రం కనిపించడం లేదా? వాటికి కేటాయించడానికి మాత్రం సీఎం చంద్రబాబు వద్ద నిధులు లేవా? అలాగే రాజధాని ప్రాంతంలో రైతులకు న్యాయం చేయడంలో విఫలమయ్యారు.మరోవైపు ప్రభుత్వ వైద్యరంగాన్ని, మెడికల్ కాలేజీలను నిర్వీర్యం చేస్తున్నారు. ఇప్పటికే మొదటిదశలో భూములు ఇచ్చిన రైతులు తమకు ప్లాట్లు ఇవ్వలేదని, కౌలు సొమ్ములు ఇవ్వలేదని తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. ఈ క్రమంలో రెండోదశ భూసేకరణ కోసం ప్రభుత్వం సిద్దమవ్వడం, భారీ అంచనాలతో నిర్మాణాలకు సిద్దమవ్వడం వెనుక ఉన్న అసలు నిజాలు ఏమిటీ? ఒకవైపు రైతులు రాజధానిలో తమకు ప్లాట్లు ఇవ్వలేదని ఆందోళనలు చేస్తున్నారు. మరోవైపు భారీ వ్యయాలతో, విలాసవంతమైన నిర్మాణాలు చేపడతామనే ముసుగులో భారీగా కమీషన్లు దండుకుంటున్నారు. ప్రజలను మభ్య పెట్టే డ్రామాలు చేస్తూ సిఎం జోరుగా కమీషన్ల దందా కొనసాగిస్తున్నారని మల్లాది మండిపడ్డారు.

# పోలీస్‌శాఖను మూసివేయడం మంచిది

## ఆదేశాలు ఇచ్చినా అమలు చేయకపోతే ఎలా.. పరకామణి విచారణ సందర్భంగా హైకోర్టు ఆగ్రహం

**అమరావతి, అక్టోబర్ 13 :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖను మూసివేయడం మేలని ఏపీ హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రంలో డీజీపీ, పోలీసు శాఖ నిద్రపోతోందని.. పోలీసు వ్యవస్థ పనిచేసేది ఇలాగేనా అని ప్రశ్నించింది. తిరుపతి పరకామణి కేసు విచారణ సందర్భంగా పోలీసు శాఖ పనితీరుపై హైకోర్టు ఆగ్రహించిందది. రికార్డులు సీజ్ చేయమని సెప్టెంబర్ 19వ తేదీన ఉత్తర్వులు ఇచ్చినా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించింది. సీఐడీలో ఐజీ పోస్టు లేదనే కారణంతో ఆదేశాలు అమలు చేయరా..? అని నిలదీసింది. నిబద్ధత ఉంటే ఐజీ స్థాయి అధికారిని నియమించి రికార్డులు సీజ్ చేయమని డీజీపీ ఇప్పటికే ఆదేశాలు ఇచ్చేవారని స్పష్టం చేసింది. ఈ కేసు దర్యాప్తులో కీలకమైన రికార్డులను సీజ్ చేయడంలో డీజీపీ విఫలం అయ్యారని ÷ర్ అయింది ఏపీ హై కోర్టు. ఆధారాలను తారుమారు చేసేందుకు వీలుగా తప్పు చేసిన వారికి పోలీసులు సహకరించారని ఆరోపించింది. పోలీసు శాఖ చర్యలే ఈ కేసులో ఎంత నిజాయితీగా వ్యవహరించాయో చెబుతున్నాయని




ఎద్దేవా చేసింది. రికార్డులు సీజ్ చేసి హైకోర్టు ముందు ఉంచాలని సీఐడీ డీజీకి ఆదేశాలు జారీ చేసింది. ఈ విచారణ అక్టోబర్ 17వ తేదీకి వాయిదా వేసింది. పరకామణిలో అక్రమాలపై ఇచ్చిన ఆదేశాలు అమలు చేయకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది ఏపీ హైకోర్టు.

**సోషల్ మీడిలో రక్షణశాఖ ఫోటోలు కాంట్రాక్ట్ వర్కర్ రవి అరెస్ట్...**

రక్షణశాఖకు సంబంధించిన ఫొటోలు గానీ వీడియోలు గానీ బయట పెట్టడం నేరం. అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటారు. అనకాపల్లికి చెందిన ఓ వ్యక్తి రక్షణశాఖకు సంబంధించిన కొన్ని ఫొటోలు, వీడియోలు ఏకంగా సోషల్ మీడియాలో పెడుతున్నాడు. ఇది గమనించిన పోలీసులు అతన్ని అరెస్ట్ చేశారు. అనకాపల్లి జిల్లా అచ్చుతాపురంకు చెందిన బి రవి(36) ఐటిఐ పూర్తి చేసి డాక్ యార్డ్ షిప్ బిల్డింగ్ వద్ద కాంట్రాక్టర్ వర్కర్‌గా పనిచేస్తున్నాడు. సబ్ మెరైన్, యుద్ధ నౌకలు, తూర్పు నావిక దళానికి చెందిన ఫొటోలను వెబ్ సైట్ లో పెడుతున్నాడు. నేవి ఇంటెలిజెన్స్ అధికారులకు ఈ విషయం తెలిసింది. దీంతో రవిని వాళ్లు అదుపులోకి తీసుకున్నారు. రవిని మల్కాపురం పోలీసులుకు నావెల్ ఇంటెలిజెన్స్ అధికారులు అప్పగించారు. మల్కాపురం సిఐ గొల గాని అప్పారావు ఈ కేసును విచారిస్తున్నారు. పాకిస్థాన్ పై ఆపరేషన్ సింధూర్ తర్వాత రక్షణ శాఖ విషయంపై అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. మన దేశ రక్షణ వ్యవస్థ ఇన్ఫర్మేషన్ ను పాకిస్థాన్ కు తెలియజేస్తున్న చాలా మంది యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లను ఇప్పటికే అరెస్ట్ చేశారు. సోషల్ మీడియాలో ఎలాంటి పోస్టులు పెట్టొద్దని ఇప్పటికే ప్రభుత్వం చెబుతున్నా కొందరు ఇలాంటి పనులతో కటకటాల పాలవుతున్నారు.

## నకిలీ మద్యం తయారీ

# సూత్రధారి జోగి రమేష్

**అమరావతి, అక్టోబర్ 13 :**

నకిలీ మద్యం కేసులో నిందితుడు జనార్ధన్‌రావు సంచలన విషయాలు బయటపెట్టాడు. వైకాపా పాలనలో జోగి రమేశ్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీ జరిగిందని పేర్కొన్నాడు. కూటమి ప్రభుత్వం రాగానే నిఘా పెరగడంతో తయారీ ఆపేసినట్లు వివరించాడు. ఏప్రిల్‌లో జోగి రమేశ్ ఫోన్ చేసి నకిలీ మద్యం తయారు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు సహకరించాలని కోరారు. నకిలీ మద్యం తయారీ మొదట ఇబ్రహీంపట్నంలో పెట్టాలనుకున్నాం. జోగి రమేశ్ ఆదేశాలతో తంబళ్లపల్లిలో తయారీ ప్రారంభించాం. తంబళ్లపల్లి అయితే చంద్రబాబుపై బురద జల్లొచ్చని జోగిరమేశ్ చెప్పారని జనార్దన్ రావు తెలిపాడు.ఏపీ నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న అద్దేపల్లి జనార్దన్ రావు సంచలన విషయాలు బయటపెట్టారు . వైసీపీ పాలనలో జోగి రమేష్ ఆధ్వర్యంలో నకిలీ మద్యం తయారీ చేసినట్టు ఆయన చెప్పారు. అయితే, ఏపీలో ప్రభుత్వం మారగానే నకిలీ మద్యం తయారీ నిలిపివేశామని జనార్దన్ రావు చెప్పుకొచ్చారు. నకిలీ మద్యం తయారీ వెనుక జరిగిన అన్ని విషయాల్నీ జనార్దన్‌రావు ఒక వీడియో రూపంలో వెల్లడించారు. ఇప్పుడు ఈ వీడియో రాజకీయ వర్గాలను కుదిపేస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో జోగి రమేష్ మళ్ళీ నకిలీ మద్యం తయారు చేయమన్నారని జనార్దన్ రావు వెల్లడించారు. 'కూటమి ప్రభుత్వాన్ని భ్రష్టు పట్టించే కుట్రతో.. మళ్ళీ నకిలీ మద్యం తయారీ మొదలు పెట్టాలని జోగి రమేష్ నాతో చెప్పారు. ఇబ్రహీంపట్నంలో పెట్టాలి అనుకున్నా కానీ, జోగి రమేష్ ఆదేశాలతో.. తంబళ్లప్లలె నియోజకవర్గంలో నకిలీ మద్యం తయారీ మొదలుపెట్టాం. తంబళ్లప్లలె నుంచి ప్రారంభిస్తే ప్రభుత్వంపై బురద జల్లొచ్చని జోగి రమేష్ అన్నారు. రూమ్ అద్దెకు తీసుకొని లిక్కర్ తయారీకి అన్ని యంత్రాలు తీసుకొచ్చాం. ఆర్థిక ఇబ్బందులు నుంచి బయట పడేస్తానని జోగి రమేష్ నాకు హామీ ఇచ్చారు. అంతా రెడీ అయ్యాక నన్ను ఆఫ్రికాలో ఉన్న ఫ్రెండ్ దగ్గరకు పంపారు. జోగి రమేష్ తన మనుషుల ద్వారా లీక్ ఇచ్చి రైడ్ చేయించారు. తద్వారా ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని కుట్ర చేశాడు.' అని జనార్ధన్ రావు సంచలన విషయాలు బయటపెట్టారు. అంతేకాదు, 'టీడీపీ నుంచి సస్పెండ్ చేయడంతో జోగి రమేష్ మరో ప్లాన్ వేశారు. ఇబ్రహీంపట్నంలో కూడా రైడ్ చేయిద్దాం సరుకు తీసుకొచ్చి పెట్టు అని అన్నారు. జోగి రమేష్ చెప్పినట్టే లీక్ ఇచ్చి రైడ్ చేయించారు, సాక్షి మీడియా కూడా ముందే ఉంది. అనుకున్నది జరిగింది.. ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చింది. నువ్వు ఇక్కడకు రావాల్సిన అవసరం లేదని జోగి రమేష్ అన్నారు. అంతా చూసుకుంటా బెయిల్ ఇప్పిస్తానని చెప్పి జోగి రమేష్ హ్యాండ్ ఇచ్చాడు. నా తమ్ముడిని కూడా నకిలీ మద్యం కేసులో జోగి రమేష్ ఇరికించాడు. జై చంద్రారెడ్డికి నకిలీ మద్యంతో అసలు సంబంధం లేదని జనార్దన్ రావు చెప్పారు.

# ఇజ్రాయిల్‌లో ట్రంప్ పర్యటన



**టెల్‌అవీవ్, అక్టోబర్ 13 :**

హమాస్‌తో యుద్ధ విరమణను స్వాగతిస్తూ, ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహును అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రశంసించారు. థాంక్యూ వెరీమచ్ బీబీ, గొప్పపని చేశావని ప్రధాని బెంజమిన్ నెతన్యాహును పొగిడారు. రెండేళ్లుగా తమ చెరలో ఉన్న బందీలను హమాస్ విడిచిపెట్టిన తరుణంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ దేశ చట్టసభలో మాట్లాడుతూ.. మధ్యప్రాచ్యంలో సరికొత్త చరిత్ర ఉదయిస్తోంది. ఈ పవిత్ర భూమిలో శాంతి వీచికలు వీస్తుండగా ఆకాశం నిర్మలంగా మారింది. తుపాకులు మూగబోయాయి. ప్రస్తుతం అమెరికాలో ఉన్న స్వర్ణయుగం ఇజ్రాయెల్‌లో ప్రారంభమైంది. బందీలు తిరిగివచ్చారు. ఈ మాట చెప్పడం ఎంతో బాగుంది. కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించి మేం సమయాన్ని వృథా చేస్తున్నామని చాలామంది అన్నారు. కానీ మేం సాధించాం అని ట్రంప్ అన్నారు. రెండో ప్రపంచయుద్ధంలో యూదులపై నాజీలు సాగించిన నరమేధం హోలోకాస్ట్ తర్వాత యూదులపై జరిగిన అత్యంత దారుణంగా అక్టోబర్ 7 దాడులను అభివర్ణించారు. అమెరికా ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని బాధిత కుటుంబాలను ఉద్దేశించి పేర్కొన్నారు. అలాగే మధ్యప్రాచ్యంలో అమెరికా ప్రత్యేక రాయబారిగా ఉన్న స్టీవ్ విట్కాఫ్, తన అల్లుడు, సలహాదారుడు జేర్డ్ కుష్నర్‌ను ఈ సందర్భంగా కొనియాడారు. ఇజ్రాయెల్- హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంలో వీరు కీలకపాత్ర పోషించారు. అయితే ట్రంప్ మాట్లాడుతోన్న సమయంలో కొందరు ఎంపీలు నిరసన వ్యక్తంచేశారు. మారణహోమం అంటూ నినాదాలు చేశారు. దాంతో వారిని చట్టసభ నుంచి బయటకు పంపివేశారు. ఈ నిరసనలపై ట్రంప్‌నకు స్పీకర్ క్షమాపణలు చెప్పారు. ఈ వ్యవహారమంతా గమనించిన ట్రంప్.. సమర్థవంతంగా పనిచేశారని చమత్కరించారు. దాంతో సభ్యులంతా చిరునవ్వులు చిందించారు. ఆ దేశ ప్రధాని నెతన్యాహుతో కలిసి జెరూసలెంలోని చట్టసభకు వెళ్లారు. అక్కడ ఇజ్రాయెల్ చట్టసభ్యులు అగ్రరాజ్య అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికారు. కాల్పులు ఒప్పందం చేసినందుకు గానూ.. రెండున్నర నిమిషాలు పాటు లేచి నిలబడి కరతాళధ్వనులతో కృతజ్ఞతలు తెలియజేశారు. ఇజ్రాయెల్‌కు అమెరికా ఎప్పుడూ తోడుగా ఉంటుందని హామీనిచ్చారు. ఈ సమయంలో ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో కాస్త గందరగోళం నెలకొంది. ట్రంప్ మాట్లాడుతున్న సమయంలో పాలస్తీనా-ఇజ్రాయెల్ జాయింట్ పొలిటికల్ పార్టీకి చెందిన ఎంపీ ప్లకార్డు ప్రదర్శించారు. 'పాలస్తీనాను గుర్తించాలి' అంటూ నినాదాలు చేశారు.

# ఓట్ చోరీ వ్యాఖ్యలపై విచారణ

## పిల్‌ను తిరస్కరించిన ధర్మాసనం..

**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 13 :**

రాహుల్ చేసిన ఓట్ చోరీ వ్యాఖ్యలపై సిట్ విచారణ కోరుతూ దాఖలైన పిల్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. రాహుల్ ఆరోపణలపై విచారణకు మాజీ జడ్జి సారథ్యంలో ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు సోమవారంనాడు తోసిపుచ్చింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం పిల్‌ను విచారించేందుకు నిరాకరించింది. ఈ అంశంపై ఎన్నికల కమిషన్ ను ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించింది. తాను ఫిర్యాదు చేసినప్పటికీ ఎన్నికల సంఘం ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని పిటిషనర్ అత్యున్నత న్యాయస్థానానికి తెలియజేశారు. దీనిపై కోర్టు స్పందిస్తూ.. రాజకీయ అంశాలకు కోర్టులను వేదిక చేసుకోవద్దని.. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాలని తేల్చి చెప్పింది. భాజపా, ఎన్నికల సంఘం కలిసి దేశంలో ఓట్ల చోరీకి పాల్పడుతున్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ ఆరోపిస్తున్నారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతో ఏర్పడిందంటూ రాహుల్ విమర్శించారు. ప్రధానమంత్రి కూడా ఓట్ల తస్కరణకు పాల్పడ్డారని ఆరోపించారు. కొందరు పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం కలిగించేందుకు ప్రజల ఓటు హక్కును దొంగిలించేందుకు భాజపా ప్రయత్నిస్తోందని ఘాటు విమర్శలు చేశారు. త్వరలో బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదేవిధంగా ఓట్లు దొంగలించడానికి కుట్ర పన్నుతున్నారన్నారు. మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాల్లో ఓట్లు చోరీ చేయడంలో ఎన్డీయే ప్రభుత్వం విజయవంతమైందని.. బిహార్‌లో మాత్రం భాజపా, ఈసీని ఒక్క ఓటు కూడా చోరీ చేయనివ్వబోమని వ్యాఖ్యానించారు. కాగా రాహుల్ చేసిన ఆరోపణలు భాజపా నేతలు, ఎన్నికల కమిషన్ అధికారులు ఖండించారు. తాజాగా దీనిపై పిల్ వేయగా సుప్రీం తిరస్కరించింది. ఎన్నికల జాబితాలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయంటూ లోక్‌సభలో కాంగ్రెస్ విపక్ష నేత రాహుల్ గాంధీ ఇటీవల పలు సందర్భాల్లో ఆరోపించారు. బెంగళూరు సెంట్రల్, ఇతర నియోజకవర్గాల్లో ఎన్నికల జాబితా అవకతవకలపై ఆగస్టు 7న రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను ఉటంకిస్తూ న్యాయవాది, కాంగ్రెస్ సభ్యుడు రోహిత్ పాండే ఈ పిటిషన్ వేశారు. ఎన్నికల జాబితా సన్నాహకాలు, నిర్వహణ, పబ్లికేషన్ విషయాల్లో ఈసీ పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరించేందుకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కోర్టును ఆయన కోరారు. అర్థవంతమైన వెరిఫికేషన్, ఆడిట్, పబ్లిక్ స్క్రూటినీకి వీలుగా మెషీన్-రీడబుల్ ఫార్మెట్‌లో ఎన్నికల జాబితాను పబ్లిష్ చేయాలని కూడా కోరారు.


బోర్ మరమ్మతు పనులు చేయిస్తున్న దృశ్యం

# మహిళల ఆధ్వర్యంలో సప్తశక్తి సంగం

### విద్యా భారతి క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి..

**ఆత్మకూరు, అక్టోబర్ 13:**
సంఘ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా సప్తశక్తి సంగం పేరుతో మాతృ శక్తి సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు విద్యా భారతి క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. విద్యా భారతి అఖిలభారత శిక్షా సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే సప్తశక్తి సంఘం కార్యక్రమంపై సోమవారం శ్రీ సరస్వతీ విద్యా మందిరంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 24 వేల పాఠశాలలు ఉన్నాయని, రాయలసీమలో 75 పాఠశాలలు ఉన్నాయని ఈ పాఠశాలల కేంద్రంగా మాతృ శక్తి సమ్మేళనాలు నిర్వహిస్తున్నామన్నారు. రాయలసీమలో 75 పాఠశాలల పరిధిలో 200 సమ్మేళనాలు నిర్వహించడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. 1500 జనాభా ఉన్నచోట్ల మూడు సమ్మేళనాలు, 1000 జనాభా ఉన్నచోట్ల రెండు సమ్మేళనాలు, 500 అంతకు తక్కువ జనాభా ఉన్నచోట ఒక సమ్మేళనం నిర్వహిస్తామన్నారు. భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పినట్లు స్త్రీ శక్తిని గుర్తించాలని, మాతృ శక్తిని జాగృతి పరచడం కోసం ఈ సమావేశాలన్నారు. దేశవ్యాప్తంగా అక్టోబరు 5 నుంచే ఈ సమావేశాలు ప్రారంభమైనవని, ఇక్కడి పరిస్థితులకు అనుగుణంగా రాయలసీమలో సమ్మేళనాలు ఆలస్యమైనాయని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కుటుంబ పరిరక్షణ విషయాలలో రాబోయే తరానికి చక్కటి సందేశం అందచేయడానికి ఈ సమ్మేళనాలు ఉపయుక్తమవుతాయన్నారు. ఈ సమావేశాలలో మహిళలదే ప్రధాన పాత్ర అని, నిర్వహణ సందేశం అన్నింటిలో మహిళల పాత్రే ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఎస్ ఎస్ బి ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ సేవికాసమితి సహ ప్రముఖ్ కే. నిర్మలమ్మ మాట్లాడుతూ సమాజంలో కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమైనదని, విద్యార్థులు అధ్యాపకులు వారి తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ఈ సమ్మేళనాలు సమాజ హితం కోసం నిర్వహిస్తామన్నారు. స్త్రీ ఒక గృహిణిగా, ఒక తల్లిగా, ఒక చెల్లిగా సమాజాన్ని ఎలా పునర్ నిర్మించాలో సమ్మేళనాల ద్వారా వారికి వివరిస్తామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, నైతిక విలువలు పెంపొందించడం, కుటుంబ పరిరక్షణ విషయాలలో స్త్రీ బాధ్యతను గుర్తు చేస్తూ స్త్రీల అక్షరాస్యత పట్ల ఎలా చొరవ చూపాలో, జాగ్రత్త పడాలో వివరిస్తామన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతి తల్లిదండ్రులు తమకు పుత్ర సంతానం కావాలని కలలు కంటున్నారు తప్ప అమ్మాయిల సంఖ్య తగ్గితే రాబోయే దుష్పరిణామాలను గుర్తించలేకపోతున్నారన్నారు. నైతిక విలువలు ఉన్నచోట మంచి సమాజం నిర్మాణం అవుతుందన్నారు. నగర ప్రముఖ్ ఎస్ నిర్మల మురళి మాట్లాడుతూ మహిళకు ప్రాధాన్యమిస్తే కుటుంబ గౌరవం పెరుగుతుందని, సమాజ కట్టుబాట్లు అనాలోచిత నిర్ణయాలతో మహిళ ఆలోచనలకు విలువ ఇవ్వకుంటే సమాజం చాలా కోల్పోతుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సేవికాసమితి జిల్లా కార్యవాహ ఎం నాగరత్న, విద్యా మందిరం నరసింహులు, విశ్రాంత తెలుగు ఉపన్యాసకుడు బి నారాయణ, విశ్రాంత ఎంఈఓ కే రాఘవయ్యపాల్గొన్నారు.


సరస్వతి విద్యామందిరంలో మాతృశక్తి సమ్మేళనాలపై పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న లింగం సుధాకర్ రెడ్డి


అనంతపురంలో సప్తశక్తి సంగం కార్యక్రమం కరదీపిక, బ్రోచర్ ఆవిష్కరించిన ప్రముఖులు.
మాతృ శక్తి సమ్మేళనాలపై మహిళా ప్రముఖులకు సూచనలిస్తున్న విద్యా భారతి క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి

## టెక్ ఇంజనీరింగ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

### అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు ..

**తాడిపత్రి, అక్టోబర్ 13:**
మండల పరిధిలోని తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలలో నియమ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా అదనపు ఫీజులు వసూలు చేస్తున్నారని, టెక్ ఇంజనీరింగ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు జె.ఎన్.టి.యు వైస్ ఛాన్సలర్ సుదర్శన రావుకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎ.బి.వి.పి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అఖిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ప్రాజెక్టు ఫీజు పేరుతో ఒక్కొక్క విద్యార్థి నుంచి దాదాపుగా 9 వేల రూపాయల ఫీజును అక్రమంగా వసూలు చేయడం జరుగుతుందని ఆరోపించారు. ఈ ఫీజులు చెల్లించిన వాటికి ఎటువంటి రశీదు కూడా ఇవ్వకుండా ఆన్లైన్ ట్రాన్సాక్షన్ కాకుండా, కేవలం నగదు రూపంలో మాత్రమే ఫీజులు కట్టించు కుంటున్నారని తెలిపారు. ఈ విధంగా అదనంగా, అక్రమ ఫీజులు వసూలు చేస్తున్న టెక్ ఇంజనీరింగ్ కళాశాలపై, అధిక ఫీజులు వసూలు చేస్తున్న ఇతర కళాశాలపై ప్రత్యేక కమిటీలు వేసి విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలనిడిమాండ్ చేశారు. ఈ ఫీజు ఎందుకని టెక్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు సందేహపడి కళాశాల యాజమాన్యాన్ని అడిగితే ప్రాజెక్ట్ కి యూనివర్సిటీ నుంచి వచ్చే ఎగ్జామినర్స్ అధికారులను మేనేజ్ చేయడానికని బాహాటంగానే చెబుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వవిద్యాలయాల కన్వీనర్ గంగాధర్, ఎ.బి.వి.పి, జె.ఎన్.టి.యు అధ్యక్షుడు భరత్, సహాయ కార్యదర్శి దివాకర్, ఇంచార్జ్ లు గణేష్, వంశీ, నగర సంఘటన కార్యదర్శి అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వీసీకి వినతిపత్రం అందజేస్తున్న ఎబివిపి నాయకులు

## బోర్ మరమ్మతులు పూర్తి

### తాగునీటి సమస్యకు పరిష్కారం.. ప్రజల హర్షం ..

**పామిడి, అక్టోబర్ 13:**
ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి ఇంచార్జ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు సోమవారం గుత్తి మార్కెటుయార్డు వైస్ ఛైర్మన్ కొట్టం మాలిక్ గ్రామపంచాయతీ అధికారుల సమన్వయంతో 16వ వార్డులో బోర్ మరమ్మత్తు పనులను పూర్తి చేయించటంతో స్థానిక ప్రజలు హర్షం వక్తం చేశారు. త్రాగునీటి ట్యాంకుకు నీటి పంపింగ్ చేసి బోర్ పనిచేయక నీటి సరఫరా నిలిచిపోయి ఇబ్బందులకు గురవుతున్నామని మరమ్మతులు చేయించి సమస్యకు పరిష్కరించాలని అక్కడి ప్రజలు టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కు విన్నవించారు. దీంతో గుత్తి మార్కెటుయార్డు వైస్ ఛైర్మన్ కొట్టం మాలిక్ గ్రామపంచాయతీ అధికారుల సమన్వయంతో బోర్ కు సెల్ కొట్టించి వృద్ధిలోకి తీసుకొచ్చి నీటి సరఫరాను పునరుద్ధరించారు. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పామిడిలో అనేక అభివృద్ధి పనులను చేయిస్తుండటమే అందుకు నిదర్శనం అని గుత్తి మార్కెటుయార్డు వైస్ ఛైర్మన్ కొట్టం మాలిక్ వెల్లడించారు.

## ఫిష్ మాల్ట్ తొలగించవద్దు

### కలెక్టర్‌కు బెస్త సేవా సంఘం వినతి

**అనంతపురం రూరల్, అక్టోబర్ 13:**
ఫిష్ మాల్ట్ తొలగించవద్దని కలెక్టర్‌కు బెస్త సేవా సంఘం వినతిపత్రం అందించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం "ఫిష్ ఆంధ్ర ఫిట్ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా బెస్త శరత్‌కు ఫిష్ మాల్ట్ ఏర్పాటుు అనంతపురం నగరంలోని సిరికల్చర్ ఆఫీసు ముందు స్థలం కేటాయించిందన్నారు. దీంతో శరత్ 7 లక్షలు ఖర్చు పెట్టుకుని మాల్టు ఏర్పాటు చేసుకొని ఆనాటి నుండి చేపల అమ్ముకొని బతుకుతున్నారన్నారు. సిరికల్చర్ ఆఫీసర్లు మాల్ట్ తొలగించాలని డిమాండ్ చేయగా పోలీసుల సహాయంతో తొలగించడానికి ప్రయత్నించారన్నారు. తొలగించడానికి సిలకల్చర్ వారికి ఎటువంటి అధికారం లేదని, తొలగించకూడదని వారికి ఆదేశాలు జారీ చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారన్నారు. దీంతో కలెక్టర్‌కి బెస్త సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కేవీ రమణ,ఉపాధ్యక్షులు గంగప్ప, ట్రెజరర్ నాగేంద్ర,నాయకులు వెంకీ,ఎర్రి స్వామి, నారాయణస్వామి,మాల్ట్ యజమాని శరత్ తదితరులు పాల్గొన్నారు.


గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న బెస్త సేవా సంఘం నాయకులు

## పిపిపి విధానాన్ని రద్దు చేయాలి

### బిఎస్పీ నాయకులు ..

**అనంతపురం రూరల్, అక్టోబర్ 13:**
రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పీపీపీ విధానాన్ని రద్దు చేయాలనే నిరసనలో భాగంగా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాకలెక్టర్‌ను సోమవారం గ్రీవెన్స్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా బహుజన సమాజ్ పార్టీ అడ్వైజరీ కమిటీ మెంబర్ హరిప్రసాద్, బిఎస్పీ అనంతపురం నియోజకవర్గం అధ్యక్షులు నరేంద్ర బాబు మాట్లాడుతూ విద్యా వైద్యం విధానం గురించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిపిపి (ప్రైవేటు పబ్లిక్ పార్ట్నర్షిప్ ) విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఈ విధానం వల్ల ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ, విద్యార్థులు ఎంబిబిఎస్ సీట్లు దూరమవుతాయన్నారు. మరీ ముఖ్యంగా ప్రజలకు వైద్యం కూడా అందలేని పరిస్థితులు ఏర్పడతాయని కలెక్టర్‌కి మెమొరాండం సమర్పించారు.




గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న బిఎస్‌పి నాయకులు

## తనయుడి చేతిలో తల్లి హతం

**కదిరి, అక్టోబర్ 13:**
కదిరి పట్టణంలోని నిజాం వలీ క్వార్టర్స్ కు చెందిన షాజిద( 65) ు సోమవారం రాత్రి దారుణ హత్యకు గురైంది. విషయం తెలిసిన వెంటనే కదిరి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని సమీక్షించి,కుటుంబ కలహాలతో షాజిదాను ఆమె కుమారుడు బాబా ఫక్రుద్దీన్ హత మార్చినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు దర్యాప్తు చేపట్టినట్లు కదిరి పట్టణ పోలీసులు తెలిపారు.


మహిళలకు స్వరాజ్య స్వచ్ఛంద సంస్థ కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

## స్వరాజ్య స్వచ్ఛంద సంస్థ కుట్టుమిషన్లు పంపిణీ

**ఆత్మకూరు, అక్టోబర్ 13:**
మండల పరిధిలోని పంపనూరు గ్రామంలో మాజీ మంత్రివర్యులు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సహకారంతో స్వరాజ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 60 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. మహిళలకు టైలరింగ్ లో శిక్షణ ఇచ్చి సబ్సిడీతో కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంటు అధికార ప్రతినిధి శశాంక్ బాబు, ఏపిఎం పద్మావతి, సిసి చిన్న కొండయ్య, పంచాయతీ కార్యదర్శి శిరీష, మహిళా సంఘం మండల నాయకురాలు లక్ష్మీదేవమ్మ, పంపునూరు నాయకులు వేణుగోపాల్ రెడ్డి తిరుపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు వస్తున్నాయి.. ప్రజల్లో తిరగండి. ప్రజలను పలకరించండి

### కాకర్ల బ్రదర్స్‌పై వేటు.. పార్టీ కార్యకలాపాల్లో పాల్గొనవద్దంటూ సూచన.. తాడిపత్రి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం హాజరైన 6 వేలమంది నేతలు, కార్యకర్తలు.. మున్సిపల్ ఛైర్‌పర్సన్ జెసి ప్రభాకర్ రెడ్డి..

**తాడిపత్రి, అక్టోబర్ 13:**
ఎన్నికలు వస్తున్నాయి ప్రజల్లో తిరగండి. ప్రజలను పలకరించండి అని మున్సిపల్ ఛైర్‌పర్సన్ జెసి ప్రభాకర్ రెడ్డి అన్నారు. తాడిపత్రి పట్టణంలోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో సోమవారం తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజక వర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని మున్సిపల్ ఛైర్ పర్సన్ జేసి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వేలది మంది కార్యకర్తలు నడుమ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చెబితే సీట్లిచ్చే పరిస్థితి లేదన్నారు. ఇప్పటినుంచే ప్రజల్లోకి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తూ, ప్రజలలో పేర్లు వినపడేలా చేసుకోవాలని పిలుపునిచ్చారు. దయచేసి ప్రజలలో తిరగాలని, పలకరిస్తేనే గుర్తుంటామన్నారు.

**ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి కష్టపడే వ్యక్తి..**
యాడికి రాయల చెరువు ప్రాంతాలకు కాలువలను ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి సొంత నిధులతో ఖర్చుపెట్టి శుభ్రం చేసి నీరు ఇవ్వడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పని చేయాలని కోరుకునే వ్యక్తి అన్నారు. నేను నా కొడుకు పని చేస్తూనే ముందుకు వెళ్తామని పిలుపునిచ్చారు. తాడిపత్రి మున్సిపాలిటీని నేను అభివృద్ధి చేస్తే, నా కొడుకు మీ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలని కష్టపడుతున్నారన్నారు.

**టెంపుల్ సిటీ ఆఫ్ రాయలసీమ చేయాలన్నదే తపన..**
తాడిపత్రిని టెంపుల్ సిటీ ఆఫ్ రాయలసీమగా చేయాలన్నదే తన తపనని జెసి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే ఫిబ్రవరి, మార్చి నెలలకు అడుగులు పడతాయన్నారు. ఇప్పటికే మున్సిపాలిటీకి ఎన్నో అవార్డులు, రివార్డులు సైతం వచ్చాయన్నారు. రాష్ట్రంలోని బెస్ట్ మున్సిపాలిటీ అవార్డు సైతం సొంతం చేసుకోవడం జరిగిందన్నారు.

**కాకర్ల బ్రదర్స్‌పై వేటు..**
తాడిపత్రి నియోజకవర్గ పరిధిలో కాకర్ల బ్రదర్స్ క్రమ శిక్షణ ఉల్లంఘనకు పాల్పడుతూ, వర్గ, గ్రూపు, కుల రాజకీయాలు ప్రోత్సాహిస్తున్నారు. అలాగే కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డితో సన్నిత, అంతర్గత వ్యాపారాలు చేస్తూ, కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం దెబ్బతీసేలా వ్యవహరించడం, పార్టీకి, పార్టీ క్యాడర్ కి నష్టపరిచే చర్యలు చేస్తున్న కాకర్ల బ్రదర్స్ఐన కాకర్ల రంగనాథ్, కాకర్ల జగన్నాథ్, కాకర్ల రంగనాయకులను తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ టీడీపీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో తీర్మానం చేశారు. అంతేకాకుండా పార్టీ కార్యక్రమాలు, కార్యకలాపాలలో ఎక్కడ కూడా పాల్గొనకూడదని ఈ సమావేశంలో కార్యకర్తలు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకుముందు జెసి నివాసం నుంచి ద్విచక్రవాహనాలు, కార్లకు పసుపు జెండాలు కట్టుకొని భారీ ర్యాలీతో పద్మావతి కల్యాణ మండపానికి చేరుకున్నారు. అంతకుముందు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి టీడీపీ కుటుంబ సభ్యులతో కలిసి మున్సిపల్ ఛైర్ పర్సన్ జెసి ప్రభాకర్ రెడ్డి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. టీడీపీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమీక్ష సమావేశంలో టీడీపీ నేతలు, నాయకులు ప్రసంగించారు. అనంతరం తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్ రెడి మాట్లాడుతూ ప్రస్తుతం పరిస్థితులు సరిగా లేవన్నారు. నా ధైర్యం మీరే, మీ నుంచే వచ్చిందన్నారు. నాకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే దేవుళ్ళు అన్నారు. మీరు లేనిదే నేను లేరన్నారు. నేను పిలిస్తే కేవలం 5 నిమిషాలలో నా ఇంటికి వేలాదిమంది తరలి వస్తారని, రాష్ట్రంలో ఏ రాజకీయ నాయకులకు ఇంత ఆదరణ లేదన్నారు. మమ్మల్ని నమ్మిన వారి కోసం ప్రాణాలైనా ఇస్తామన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జేసీ ప్రభాకర్ రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న జేసీ ప్రభాకర్ రెడ్డి. భారీగా తరలి వచ్చిన టీడీపీ శ్రేణులు

## జీఎస్టీ 2.0 తగ్గింపుతో అన్నివర్గాల ప్రజలకు మేలు

### బీజేపీ జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ కొల్లూరు శేషఫణి ..

**తాడిపత్రి, అక్టోబర్ 13:**
నిత్యావసర వస్తువులపై గతంలో 18 శాతం ఉన్న జీఎస్టీ 5 శాతానికి తగ్గించడంతో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని భారతీయ జనతా పార్టీ అనంతపురం జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ కొల్లూరు శేషఫణి తెలిపారు. సూపర్ జీఎస్టీ 2.0 కార్యక్రమంలో భాగంగా సోమవారం తగ్గిన జీఎస్టీపై తాడిపత్రిలో ప్రజలకు అవగాహన కల్పించారు. ముందుగా పాత మున్సిపాలిటీ కార్యాలయం నుంచి బైక్ ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ సర్కిల్‌లో ప్రజలకు జీఎస్టీ 2.0 పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా కొల్లూరు శేషఫణి మాట్లాడుతూ తగ్గించిన జీఎస్టీతో సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవన వ్యయం తగ్గిస్తోందని తెలిపారు. నిత్యావసరాలు, ప్రాణాధార మందులు, ఆరోగ్య, జీవితబీమా, రెడీమేడ్ వస్త్రాలు, వినోదం, ఆటోమొబైల్, రవాణా తదితర అన్ని రంగాల్లోనూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ ధరలను తగ్గించిందని తెలిపారు. సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై జీఎస్టీ 2.0 చాలా ప్రభావం చూపుతుందని తెలిపారు. నిత్యావసరాల ధరలు అంటే పాలు, పాల పదార్థాలు, నెయ్యి, నూనెలు, సబ్బులు, షాంపూలు, డిటర్జెంట్లు తదితరాలపై గతంలో 12% లేదా 18% జీఎస్టీ ఉండేదని, ఇప్పుడు దాన్ని 5%కు తగ్గించారని, మరికొన్ని వస్తువులపై పూర్తిగా తొలగించారని తెలిపారు. దీంతో నలుగురు సభ్యులున్న సామాన్య, మధ్యతరగతి కుటుంబంలో ఏడాదికి ఖర్చులు దాదాపు రూ.25 వేల నుంచి రూ.40 వేల వరకు తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయని తెలిపారు.
జిఎస్టి 2.0లో వచ్చిన సంస్కరణల ఫలితంగా సామాన్యునికి అందుబాటులో వచ్చిన నిత్యావసర వస్తువులను వివిధ రకాల వస్తువులపై, పాల ఉత్పత్తులపై, వివిధ రకాల ఔషధాలుపై తగ్గించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోడీకి, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కి ధన్యవాదాలు తెలుపుతూ, ప్రజలకు జీఎస్టీ 2.0లో తగ్గినటువంటి రేట్లను వివరించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, సేల్ టాక్స్ అధికారిని సోనియా తారా, లేబర్ ఆఫీసర్ ప్రతాప్ నాయుడు, రిటైల్ మర్చంట్ ప్రెసిడెంట్ కుప్పం రత్నమయ్య, ప్రసాదు, గంగారం బాబు ప్రభాకర్, ప్రవీణ్ రామాంజనేయులు, నాగరాజు, ప్రసాదు పాల్గొన్నారు.


తగ్గించిన జీఎస్టీపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## తాడిపత్రి మార్కెట్ యార్డ్ మెంబర్ ఆదెమ్మకు సత్కారం

### దూదేకుల సేవా సంఘం సభ్యులు..

**తాడిపత్రి, అక్టోబర్ 13:**
తాడిపత్రి మార్కెట్ యార్డ్ కమిటీ మెంబర్‌గా సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన పెద్దవడుగూరు మండలం. మొలక తాళ్ల గ్రామానికి చెందిన దూదేకుల ఆదెమ్మను దూదేకుల, నూర్ బాషా సేవా సంఘం సభ్యులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగ సత్కరించారు. ఈసందర్భంగా దూదేకుల సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు నేతాజీ దస్తగిరి మాట్లాడుతూ తన చెల్లెలు ఆదెమ్మను మార్కెట్ యార్డ్ కమిటీ మెంబర్ గా నియమితులు చేసిన మున్సిపల్ ఛైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. దూదేకుల సేవా సంఘం అధ్యక్షుడు హుస్సేన్ పీరా మాట్లాడుతూ దూదేకుల సామాజిక వర్గాన్ని గుర్తించి, మార్కెట్ యార్డ్ కమిటీ మెంబర్ గా ఆదెమ్మకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మునిసిపల్ చైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డిలకు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూర్ భాషా దూదేకుల సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.


ఆదెమ్మను సత్కరిస్తున్న నూర్ బాషా సేవా సంఘం సభ్యులు

# కల్తీ మద్యంపై వైకాపా ర్యాలీ

తనకల్లు, అక్టోబర్ 13:
నకిలీ మద్యంపై నిరసనలో భాగంగా తనకల్లు మండల కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో తనకల్లు మండల కేంద్రం నుండి కదిరి ఎక్సైజ్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కల్తీమద్యం కేసును త్వరితగతిన ముందుకు తీసుకెళ్లి దోషులను కఠినంగా శిక్షించాలని, కల్తీమద్యం సేవించి ప్రాణాలు పోయినవారికి న్యాయం చేయాలన్నారు. ఇకపైన కల్తీమద్యం సేవించి మరొకరు ప్రాణాలు పోకూడదన్నారు. అంతేకాకుండా గ్రామాల్లో కూడా విచ్చలివిడిగా బెల్ట్ షాపులు నిర్వహణ గురించి కాస్త ఆలోచించి బెల్టు షాపులు ఎత్తివేసేలా కఠిన నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో తనకల్లు మండల వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు కదిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మమ్మ, హరినాథ్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, నరేంద్ర, ప్రకాష్, సూర్యనారాయణ, భాను ప్రకాష్,తాహిర్,బి సరస్వతి, ఉమా, నూర్జన్ షేక్, షాహిద్ బేగం, రాజేశ్వరి, శైలమ్మ ,గౌరమ్మ ,లక్ష్మమ్మ ,కవిత ,గంగాదేవి ,నరసమ్మ ,రజియా, లక్ష్మీ ,పార్వతి, రాజమ్మ మాధవి ,మస్తాని, పీరానితాస్ తదితరులు పాల్గొన్నారు


ఆందోళన నిర్వహిస్తున్న వైకాపా నేతలు

# కోటి సంతకాల సేకరణ పోస్టర్ విడుదల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

*మండల పార్టీ కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్..*



అగళి, అక్టోబర్ 13 :
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం 11గంటలకు అగళి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గల వైఎస్ఆర్ విగ్రహం వద్ద మెడికల్ కాలేజీల ప్రవీణీకరణకు నిరసనగా కోటి సంతకాల పోస్టర్ విడుదల చేస్తున్నట్లు మండల పార్టీ కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప హాజరువుతున్నారని మండలంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ కన్వీనర్, వైస్ ఎంపీపీ.ఎంపీటీసీలు సర్పంచులు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు తాలూకా మండల నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రజారోగ్యం పట్టని

# పంచాయతీ పాలకులు!

### గ్రామాల్లో కనుమరుగవుతున్న పారిశుధ్యం పనులు.. లాభాలు చేకూర్చే పనులవైపు మొగ్గు... ఇతర పనులపై శీతకన్ను.. ముగియనున్న సర్పంచుల కాలం.. ఆదాయానికే ప్రాధాన్యత.. నల్లమాడ సర్పంచ్ (భర్త), కార్యదర్శి మధ్య కుదరని సయోధ్య..

నల్లమాడ, అక్టోబర్ 13 :
స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాధ్యమని, గ్రామాలు పరిశుభ్రంగా వుంచి ప్రజారోగ్యాన్ని కాపాడటంలో పంచాయతీ పాలకులు ముందుండాలన్న సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలు నీరుగారుతున్నాయి. చాలాచోట్ల పంచాయతీల పాలకులు వారికి లాభాలు చేకూరే పనులు తప్ప వేరే పనులపై మొగ్గు చూపడం లేదు. దీంతో గ్రామాల్లో పారిశుధ్య పనులు కనుమరుగవుతున్నాయి. ఓట్ల కోసం కాళ్లబేరంతో అవిచేస్తాం, ఇవి చేస్తామని అధికారంలోకి వచ్చిన పాలకులు కేవలం సంపాదనకే ప్రాధాన్యతనిస్తారు తప్పా ప్రజారోగ్యం వారికి పట్టదన్న తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామాల్లో బురద అధికమై దోమలు విజృంభిస్తున్నాయి. దీంతో పలు రోగాలతో ప్రజలు ఆసుపత్రులపాలవుతున్నారు. అయ్యా పంచాయతీ పరిధిలో పారిశుధ్య పనులు చేసి ప్రజారోగ్యాన్ని కాపాడండని నెత్తీనోరు మొత్తుకున్నా చాలా పంచాయతీల్లో పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం గమనార్హం. చాలా పంచాయతీల్లో మహిళా సర్పంచులు కూడా వున్నారు. అత్యధికంగా వారు కేవలం సంతకాలకు మాత్రమే సర్పచులుగా వుంటూ వారి భర్తలే పెత్తనం చలాయిస్తుంటారు. మరి కొన్ని చోట్ల అయితే సర్పంచులుగా ఎన్నికైనవారి సంతకాలు వారి పతులే పెట్టేస్తుంటారు. ఇది సహజంగా కొనసాగుతున్న సంఘటన. గత కొన్ని రోజుల క్రితం జనవరిలో పంచాయతీ ఎన్నికలుంటాయని


నల్లమాడలోని సచివాలయ కార్యాలయం

నోటిఫికేషన్ విడుదలైనట్లు ప్రకటనలొచ్చాయి. దీంతో తమ పదవీకాలం ముగియనుందని, వున్నన్నిరోజులు సంపాదించుకుందాం అనే చందంగా సర్పంచులు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలూ లేకపోలేదు. ముఖ్యంగా వీధిలైట్లు, నీటి సరఫరా కుళాయిలు, మోటార్ల విషయంలో మాత్రం స్పందిస్తారుగానీ పారిశుధ్య పనులకు పాలకులు ప్రాధాన్యతనివ్వడంలేదని చెప్పుకోవచ్చు. వీధిలైట్లు, నీటిసరఫరా, మోటార్ల విషయంలో అయితే రెట్టింపు బిల్లులు పెట్టుకుని స్వాహా చేసేందుకు అవకాశం వుంది. అదే పారిశుధ్య పనులకైతే ఆ అవకాశం చాలా తక్కువ కావడంతో పంచాయతీ పాలకులు పారిశుధ్యం పట్టనట్టుగా వ్యవహరిస్తుంటారు. ఇక నల్లమాడ పంచాయతీ విషయానికొస్తే పంచాయతీ కేంద్రమైన నల్లమాడలో నిరంతరం పలు వీధుల్లో బురదనీరు పారుతూనే వుంటుంది. పెద్దమసీదు వీధి, పాతూరు, ఎస్సీ కాలనీల వద్ద అయితే సుమారు రెండు దశాబ్దాలుగా అక్కడ నివాసం వుంటున్న ప్రజలు బురదనీటితో సహవాసం చేస్తున్నారనే చెప్పుకోవచ్చు. ప్రభుత్వాలు మారుతున్నా, పాలకులు మారుతున్నా ఆ వీధుల్లో మురుగునీరు రోడ్లపై ప్రవహించడం ఆపడం ఎవరితరమూ కావడం లేదు. దీన్నిబట్టిపరిశీలిస్తే అన్ని పార్టీల నాయకులకూ ప్రజల ఓట్లు కావాలిగానీ ప్రజల ఆరోగ్యం పట్టదన్న విమర్శలు వ్యమవుతున్నాయి. గతంలో కొన్ని వీధుల్లోని సిమెంటు రోడ్ల నిర్మాణాలు సరిగా లేక మధ్యమధ్యలో గుంతలుగా వుండటంతో చిన్నపాటి వర్షం కురిసినా కూడా అక్కడ నీళ్లు నిలిచిపోయి నెలల తరబడి నిల్వ వుండి పాచిపడుతుంటాయి. అయినప్పటికీ పంచాయతీ వారు మాత్రం దాని గురించి పట్టించుకోరు. ఇక బస్టాండ్ సర్కిల్ పరిధిలోని కాలువల్లో చెత్తాచెదారాలు, పందుల స్వైర విహారం నిరంతరం కొనసాగుతూ దుర్గంధం వెదజల్లుతూనే వుంటుంది. అంతే కాకుండా కొంతమంది దుకాణా దారులు రోడ్లపైనే నీళ్లను పారవేయడంతో నిరంతరం ఆరోడ్లలో బురద దర్శనమిస్తూనే వుంటుంది. ప్రతి రోజూ అదే రోడ్లపై పంచాయతీ పాలకులు, మండల అభివృద్ధి అధికారులు రాకపోకలు కొనసాగిస్తుంటారుగానీ రోడ్లపై నీళ్లు పారవేయకుండా చర్యలు చేబట్టి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలన్న కనీస ఆలోచనకూడా చేయడం లేదన్న విమర్శలు తీవ్రమవుతున్నాయి. నల్లమాడ పంచాయతీ సర్పంచ్గా మహిళ వున్నారు. ఆమె భర్త ప్రభుత్వ ఉపాధ్యాయుడైనప్పటికీ తన విధుల అనంతరం పంచాయతీలో పనులపై శ్రద్ధ తీసుకుంటుంటారు. వీధిలైట్లు (ఊరంతాకాదు), నీటి సరఫరాపై శ్రద్ధ వహిస్తారుగానీ పారిశుధ్య పనులపై పట్టించుకోరన్న అపవాదు వుంది. మరీ ముఖ్యంగా ఈమధ్యనే బదిలీపై వచ్చిన పంచాయతీ కార్యదర్శికి, సర్పంచ్ భర్తకి మధ్య సయోధ్య కుదరడం లేదని పంచాయతీ అధికారులే చెప్పుకుంటున్నారు. ముఖ్యంగా కొన్ని బిల్లుల విషయంలో ఇద్దరి మధ్య వివాదం కొనసాగుతోన్నట్లు సమాచారం. నువ్వు మా పంచాయతీకి సరిపోవు వేరే చోటికి వెళ్లిపొమ్మని సర్పంచ్ భర్త పంచాయతీ కార్యదర్శికి చెప్పాడనీ, తానడిగిన బిల్లులను ఆమోదించనందుకే కార్యదర్శిపై చిందులేస్తుంటారని సచివాలయ అధికారుల ద్వారా అందిన సమాచారం. వారిద్దరూ విబేధాలు పక్కన పెట్టి నల్లమాడలో పారిశుధ్య పనులు చేబట్టకపోతే దోమలు అధికమై ప్రజలకు రోగాలు పట్టి పీడించే అవకాశం వుంది. ప్రజలు దోమకారక వ్యాధులకు గురై ప్రమాదం చోటు చేసుకోకముందే పారిశుధ్యం పనులు చేయించాలని పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

# జిల్లావ్యాప్తంగా విధుల్లో చేరిన కొత్త ఉపాధ్యాయులు

### స్వాగతం పలికిన ఎస్టియు నేతలు..

నంబులపూలకుంట, అక్టోబర్ 13:
జిల్లా పరిధిలోని జిల్లా పరిషత్, మున్సిపాలిటీ పాఠశాలకు 2025 డీఎస్సీ ద్వారా ఎన్నికైన ఉపాధ్యాయులు విధుల్లోకి చేరారని, వారిని ఎస్టియు సంఘం పక్షాన స్వాగతం పలికి అండగా ఉంటామని భరోసా కల్పించినట్లు ఎస్టియు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎస్టియు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి నూతన ఉపాధ్యాయుల కోసం ఎస్టియు రూపొందించిన బుక్లెట్ను ఉపాధ్యాయుడికి అందించారు. సర్వీస్లో ఏఅవసరం ఉన్నా సంఘం అండగా ఉంటుందని తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన ఉపాధ్యాయులు వచ్చినప్పటికీ జిల్లావ్యాప్తంగా ఉపాధ్యాయుల కొరత వేధిస్తుందని తెలిపారు. గత సాధారణ బదిలీల సందర్భంగా బదిలీ పొంది రిలీవర్ లేక నిలిచిపోయిన ఉపాధ్యాయుల స్థానంలో వర్క్ అడ్జస్ట్మెంట్ ద్వారా గాని, అకాడమీక్ ఇన్స్ట్రక్టర్లు నియమించి


నూతన ఉపాధ్యాయుడు శివకుమార్ను అభినందిస్తున్న ఎంఈఓ గోపాల్ నాయక్, ఎస్టియు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి

బదిలీ పొందిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని తెలిపారు. ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న డి ఎ లను ప్రకటించాలని, పిఆర్ సి కనీసం నియమించి, మధ్యంతర భృతి 30% ప్రకటించాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలిక బకాయిలను విడతల వారీగా చెల్లించాలని, మున్సిపల్ పాఠశాలల పరిధిలో అర్బన్ ఎంఈఓ పోస్టులను మంజూరు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ పి కుంట మండల విద్యాధికారి గోపాల్ నాయక్, హిందూపురం మండల విద్యాధికారి గంగప్ప మాట్లాడుతూ ఎంతో కష్టపడి ప్రభుత్వ ఉద్యోగం సంపాదించావని, అంతే శ్రద్ధగా పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి, వారి ఉజ్వల బయటకు బంగారు బాటలు వేయాలని తెలిపారు. వృత్తిలో అంకితభావంతో పనిచేసి మంచి ఉపాధ్యాయుడుగా గుర్తింపు తెచ్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా ఆర్థిక కార్యదర్శి గొబ్రే నాయక్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షమీవుల్లా, రాము, శివయ్య, సందీప్, వెంకట్రామిరెడ్డి, హరి ప్రసాద్, హబీబుల్లా, రామ్మోహన్, పూర్ణానంద రెడ్డి, రమణయ్య మరియు ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.


హిందూపురం మున్సిపాలిటీలో నూతన ఉపాధ్యాయులకు స్వాగతం పలుకుతున్న ఎస్టియు నాయకులు


నియామక పత్రాలు అందుకొంటున్న ఉపాధ్యాయులు

# విధుల్లో చేరిన 37మంది ఉపాధ్యాయులు

రొళ్ల, అక్టోబర్ 13 :
డిస్సీ ద్వారా నియామకం చేపట్టిన 37మంది ఉపాధ్యాయులు మండలంలోని వివిధ పాఠశాలలో సోమవారం విధులోకి చేరినట్లు ఎం ఇ ఓ శ్రీధర్ తెలిపారు. గుడ్డుగురికి ప్రాథమికొన్నత పాఠశాల టి.డి పల్లి ప్రాథమికొన్నత పాఠశాలకు ముగ్గురు మిగిలిన 34మంది ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు ఆయా ప్రధానోపాధ్యాయుల సమక్షంలో నియామక పత్రాలు అందించి విధులోకి చేరినట్లు సోమవారం మండల విద్యాధికారి ఎస్.ఎన్ శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా సబ్జెక్టుల వారిగా ఇంగ్లీష్ 9,గణిత శాస్త్రం 6,భౌతిక శాస్త్రం 6,జీవశాస్త్రం 1,సాంఘిక శాస్త్రం8,ఫిజికల్ డైరెక్టర్ 7,మొత్తం 37మంది ఉపాధ్యాయులు విధులోకి చేరినట్లు అయన తెలిపారు.

# హంద్రీనీవా కాలువలో కంపచెట్ల తొలగింపు

అమరాపురం, అక్టోబర్ 13:
అమరాపురం మండల పరిధిలోని చిట్టనడుకు గ్రామ పొలిమేరలో హంద్రి నీవా కాలువలో పెరిగిన కంపచెట్లను తొలగించే కార్యక్రమాన్ని అధికారుల ప్రారంభించారు.. కృష్ణ జలాలను అమరాపురం చెరువుకు తీసుకొని రావడానికి కృషి చేస్తున్నారు. అదేవిధంగా ఏదైతే మాటిచ్చారో ఆ మాట ప్రకారం కచ్చితంగా అమరాపురం చెరువుకు కృష్ణ జలాలను నింపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా జల హారతినిచ్చే కార్యక్రమాన్ని చేపట్టడానికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు కృషి చేస్తున్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో వేల ఎకరాల్లో వక్క చెట్లు సాగు చేస్తున్నటువంటి రైతులు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అమరాపురం చెరువుకు కృష్ణ జలాలను అందించడం ద్వారా సాగు నీరు త్రాగునీరు బోర్లు జలమట్టం పెరుగుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.


హంద్రీనీవా కాలువలో కంపచెట్లు తొలగిస్తున్న దృశ్యం


హంద్రీనీవా కాలువలో కంపచెట్లు తొలగిస్తున్న దృశ్యం

# అప్పుల బాధ భరించలేక కౌలు రైతు ఆత్మహత్య



నంబులపూలకుంట: అక్టోబర్ 13 :
మండల పరిధిలోని వెలిచెలమల పంచాయతీ పరిధి వడ్డిపల్లిలో అప్పులు భరించలేక కౌలు రైతు ఉరి వేసుకొని చనిపోయిన సంఘటన చోటుచేసుకుంది. సోమవారం పోలీసులు తెలిపిన వివరాల వడ్డి పల్లి కి చెందిన పసుపుల సోమశేఖర్ (24) సోమవారం ఉరివేసుకొని మరణించినట్లు ఎస్సై వలిభాషా తెలిపారు. ఇతనికి భార్య శ్యామల ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు.వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. వ్యవసాయం కోసం చేసిన అప్పులు చెల్లించలేని పరిస్థితులలో ఉరివేసుకొని మరణించినట్లు తెలిపారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఎస్సై తోపాటు ఏఎస్ఐ కిషోర్ రెడ్డి హెూంగార్డు, కానిస్టేబుల్ విమల పాల్గొన్నారు.

# జీఎస్టీపై ముమ్మర ప్రచారం

నల్లమాడ, అక్టోబర్ 13:
నల్లమాడలో సోమవారం జిఎస్టి సంస్కరణలపై ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని లోకేశ్వర్ రెడ్డి కి చెందిన మంజునాథ ట్రేడర్స్ దుకాణం వద్ద సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ భవన నిర్మాణాలకు అవసరమైన అన్ని వస్తువులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించిన ధరలకే అమ్మకాలు కొనసాగించాలన్నారు. ముఖ్యంగా ప్రజలు విదేశీ వస్తువులపై మోజు తగ్గించుకొని స్వదేశీ వస్తువులు కొనుగోలుకు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని ప్రతిరోజు నిర్వహిస్తూ ప్రజల్లో తగ్గిన ధరలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ ప్రచారం నిర్వహిస్తున్న అధికారులు



సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ ప్రచారం నిర్వహిస్తున్న అధికారులు

# వైసీపీ పాలనలో ఉపాధి ఏదీ..

### సహకార సొసైటీ ద్వారా రైతులకు ఆర్థిక లబ్ధి.. తలమర్ల సొసైటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ..

కొత్తచెరువు, అక్టోబర్ 13:
రాష్ట్రంలోల గత ఐదేళ్లలో ఎలాంటి పరిశ్రమలు రాకపోవడంతో ఉద్యోగాలు కానీ, ఉపాధి కానీ లేకుండా పోయాయని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తలమర్ల ప్రాథమిక సహకార పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి,జనసేన నాయకులు ఐడిసి రాష్ట్ర డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్,కాళహస్తి దేవస్థానం పాలకవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ ,మండల కన్వీనర్లు రామకృష్ణ, రాష్ట్ర డైరెక్టర్ వలిపి శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింధూర మాట్లాడుతూ, గత ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిని ఆంధ్రప్రదేశ్ అప్పుల రాష్ట్రంగా మారిందన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కార్మికులకు ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయన్నారు. కనీసం పరిశ్రమలు ఈ రాష్ట్రానికి రాకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ ద్వారా 15 వేలకు పైగా టీచర్ పోస్టులను భర్తీ చేసిందని గుర్తు చేశారు అంతేకాకుండా విశాఖపట్నంలో 87 వేల 500 కోట్లతో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేసి లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం భవిష్యత్తులో పరిశ్రమల హబ్ గా మారడం ఖాయం అన్నారు. అదేవిధంగా సహకార సొసైటీల ద్వారా రైతులకు ఆర్థిక లబ్ధి చేకూర్చే విధంగా పాలకవర్గ సభ్యులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. పార్టీకి కష్టపడి పనిచేసిన వారికే తగిన గుర్తింపుని ఇస్తామని అందుకు ఈ పదవులు పొందిన వారే నిదర్శనం అన్నారు. రాష్ట్రానికి ముగ్గురు త్రిమూర్తులు ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని గుర్తు చేశారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని పేర్కొన్నారు. గత ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను 95% అమలు చేశామని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతినెల ఒక కొత్త పథకాన్ని అమలు చేయడం వల్ల రాష్ట్ర ప్రజలకు పండుగ వాతావరణం నెలకొందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు సామాజిక పెన్షన్లను రెట్టింపు పెంచి సుమారు 65 లక్షల కుటుంబాలకు రూ.4400 కోట్లు నిధులు అందజేస్తోందనీ అన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా చదివే ప్రతి విద్యార్థికి ఏటా రూ.13000 తల్లి ఖాతాలో జమ చేసి రాష్ట్రంలో రూ.8700 కోట్లు నిధులు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా అందజేస్తుందని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 195 చెరువులను కృష్ణాజిల్లాలతో నింపి తీరుతామని హామీ ఇచ్చారు. రైతులు కష్టపడి పంటలు సాగు చేసుకుని సిరిసంపదలతో ఆనందంగా కుటుంబాన్ని పోషించుకోవాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కోరారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా పల్లె కుటుంబం అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ తగ్గింపు వల్ల అన్ని వస్తువులపై ధరలు మరింత తగ్గి అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూర్తోందని తెలిపారు. జీఎస్టీ తగ్గడం వల్ల రాష్ట్రానికి సుమారు 8700 కోట్లకు పైగా ఆదాయం లభించే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం తలమర్ల ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, డైరెక్టర్లు నరసింహులు,జయ చంద్ర చేత బ్యాంక్ సీఈఓ ప్రతాప్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణస్వీకారం చేసిన సొసైటీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి డైరెక్టర్లు నరసింహులు , పల్లి జయచంద్రను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా అభినందనలు తెలిపి వారికి పుష్ప గుచ్ఛం అందించి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఐడిసి రాష్ట్ర డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్,మండల టిడిపి కన్వీనర్లు రామకృష్ణ, ఒలిపి శ్రీనివాసులు ,లక్ష్మీనారాయణ లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సహకార సొసైటీ అధ్యక్షులు హరిప్రసాద్ ముమ్మినేని వెంకట రాముడు సర్పంచ్ నాగరత్నమ్మ కమ్మన్న కూటమి పార్టీల నాయకులు కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ సామకోటి ఆదినారాయణ నాగేంద్రప్రసాద్, శంకరప్ప గుత్తి బావయ్య ,వెంకట రెడ్డి ,కూటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి


తలమర్ల సొసైటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం



తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించిన ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

# ప్రజా సమస్యలు పరిష్కరించాలని సీపీఎం ధర్నా

### తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయింపు ..

**పెద్దకడబూరు, అక్టోబర్ 13 :**
పెద్దకడబూరు మండలంలోని వివిధ గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని సోమవారం స్తానిక మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం కార్యకర్తలు బైఠాయించి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న, రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పరమేష్, కేవీపీఎస్ మండల కార్యదర్శి దేవదాసు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉప్పర ఈరన్న మాట్లాడుతూ మండలంలోని 26 గ్రామాలలో సాగు చేసున్న రైతుల వివిధ రకాల భూములకు ఆన్లైన్ సౌకర్యం కలిపించి పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలన్నారు. పత్తి, మిరప, ఉల్లి పంటలకు ఏకరాకు రూ. 50,000 నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. మండలంలో 26 గ్రామలలో రీ సర్వే వలన జాయింట్ ఎల్పీ నెంబర్లతో ఇబ్బంది పడుతున్న రైతులకు వెంటనే న్యాయం చేయాలని, మిగులు భూములను పేదలకు పంపిణీ చేయాలని కోరారు. ప్రభుత్వం విడుదల చేసిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను వెంటనే రైతులకు పంపిణీ చేయాలన్నారు. పెద్దకడబూరులో అంబేద్కర్ విగ్రహం నుండి జిల్లా పరిషత్ హై స్కూల్ వరకు శాశ్వత డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని, అంబేద్కర్ విగ్రహం ఎదురుగా అస్తవ్యస్తంగా ఉన్న రహదారిలో సీసీ రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. పెద్దకడబూరులోని



మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న

ఎస్సీ కాలనీలో ప్రమాదకరమైన నరసప్ప బావిని పూడ్చాలని కోరారు. కల్లుకుంట నుండి పెద్దకడబూరు వరకు ప్రధాన రహదారికి మరమ్మతులు చేయాలన్నారు. కల్లుకుంట నుండి ముచ్చిగిరి గ్రామానికి తారురోడ్డు వేయాలని, ముచ్చిగిరి గ్రామంలో వంక నీటిని మరియు వర్షపు నీరు గ్రామంలోకి రాకుండా ప్రహరి గోడ ఏర్పాటు చేయాలని, వంకపై బ్రిడ్జ్ ను ఏర్పాటు చేయాలన్నారు. నౌలేకల్, పెద్దకడబూరు గ్రామాలలో ట్యాంక్ లను, ఫిల్టర్ బెడ్ లను మార్చాలని, అలాగే నీటిని శుభ్రపరచి విడుదల చేయాలన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ గీతా ప్రియదర్శినికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు హనుమంతు, శ్రీనివాసులు, రాజేంద్ర ఉరుకుందు, ఓబులేష్, విల్సన్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు. తహసీల్దార్ గీతా ప్రియదర్శినికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# ప్రధానమంత్రి సభ విజయవంతం చేద్దాం

**కోసిగి, అక్టోబర్ 13:**
ఈ నెల 16న కర్నూలు పర్యటనకు వస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ సభను అందరూ కలసి కట్టుగా ఉండి సమన్వయం తో విజయవంతం చేయాలని కోసిగి ఎంపిడిఓ ఈశ్వరయ్య స్వామి, మండలం టీడీపీ అధ్యక్షుడు పల్లెపాడు రామిరెడ్డి, టీడీపీ నాయకులు ముత్తురెడ్డి , నర్సారెడ్డి, అయ్యన్న పిలుపునిచ్చారు సోమవారం కోసిగి వెలుగు కార్యాలయంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు మీటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కర్నూల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రధాని మోడీ సభను విజయవంతం చేసేందుకు అందరూ కలసి కట్టుగా కృషి చేయాలన్నారు.మండలానికి 25 బస్సులు కేటాయించారని ఇందులో 7 బస్సులు కోసిగి టౌన్‌కి మిగతా బస్సులు మిగతా గ్రామాలకు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. 16 తేదీ ఉదయం 6 గంటల 30 నిమిషాల కంతా బయలు దేరివెళ్లితే సకాలంలో సభ ప్రాంగణానికి చేరడానికి వీలువుంటుందన్నారు. భోజన వసతి, ఇతర వసతులు ప్రభుత్వం తరపున ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి బస్సుకు ప్రభుత్వం తరపున ఒక లైజనింగ్ అధికారి, కూటమి పార్టీ తరపున ఒకరు ఒక ఆశ వర్కరు సమన్వయం తో బస్సులను సకాలంలో తీసుకెళ్లి ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.ఇందులో అధికారులు వెలుగు సీసీ సూర్యప్రకాష్, ఉపాధిహామీ ఏపిఎం కాలిక్ బాష, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిడిఓ ఈశ్వరయ్య స్వామి

# ప్రధాని మోదీ జిల్లా పర్యటన సందర్భంగా హెూమం

### బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్..

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 13:**
ఈనెల 16న కర్నూలు జిల్లాలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా ఎమ్మిగనూరులో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో లక్ష్మీ గణపతి , నవగ్రహ హెూమం, రుద్ర హెూమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో జీఎస్టీ తగ్గిన తర్వాత మొట్టమొదటి సభ కారణంగా ఎటువంటి ఆటంకాలు ఎదురవకుండా ఉండాలని హెూమం చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దేశాయ్ నెట్వర్క్ అధినేత, బిజెపి నాయకులు గురురాజ దేశాయ్, జిల్లా కార్యదర్శి 21వ వార్డ్ కౌన్సిలర్, విజిఎ దయాసాగర్, బిజెపి సీనియర్ నాయకులు లలిత్ జైన్ మరియు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బి ఎల్ నారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉప్పర రామ్ చరణ్, బిజెపి సీనియర్ నాయకులు రామన్న గౌడ్, కార్యకర్తలు శిల్పి భాస్కర్, గాజుల సురేంద్ర, కాసుల రాము, లోకేష్, నరసప్ప, రంగస్వామి, ఈరన్న, నందవరం మండల నాయకులు శివ, దండు వీరేష్, వడ్డె బజారి, మల్లికార్జున ఆచారి, రవి పాల్గొన్నారు.



హెూమం నిర్వహిస్తున్న బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్



పూర్ణాహుతి సమర్పిస్తున్న దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ యువనాయకులు అర్జున్

# ఉపాధ్యాయులకు సన్మానం

**కోసిగి, అక్టోబర్ 13:**
కోసిగి మండల పరిధిలోని కొల్మన్‌పేట గ్రామంలో మంత్రాలయం నియోజక వర్గ ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ యువ నాయకులు ఉప్పలపాటి అర్జున్ గ్రామంలో ఇప్పటివరకు పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు అమర్నాథ్ గా వచ్చిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ విద్యలో ఎంతో వెనుక బడిన ప్రాంతమైన ఈ ప్రాంతంలో అక్షరాస్యత పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. కొల్మన్ పేట గ్రామానికి కొత్తగా నలుగురు టీచర్లను నియమించిన కూటమి ప్రభుత్వానికి మరియు మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి మరియు విద్యాశాఖ మంత్రి లోకేష్ , మండల నాయకులకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదోని అంజి,ఉప్పలపాటి కృష్ణ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# జిఎస్టి తగ్గింపుపై బైక్ ర్యాలీ

**కోసిగి, అక్టోబర్ 13:**
కూటమి ప్రభుత్వం తగ్గించిన జిఎస్టీపై ప్రజల్లో అవాగాహన కల్పించేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కోసిగిలో ఎంపిడిఓ ఈశ్వరయ్య స్వామి ఆధ్వర్యంలో టీడీపీ మండల నాయకులు రామిరెడ్డి, ముత్తురెడ్డి, అయ్యన్న, నర్సారెడ్డి సోమవారం రైల్వే స్టేషన్ నుండి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిఎస్టి తగ్గింపు తో ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని , మోటార్ సైకిళ్ల పై కూటమి ప్రభుత్వం తగ్గించిన జిఎస్టి గురించి వివరించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించారు.తగ్గిన జిఎస్టి ప్రకారం మోటార్ సైకిళ్లు కోనాలన్నారు ఇందులో కూటమి నాయకులు అరివిలి వీరేశ్, జ్ఞానేశ్ అధికారులు వినియోగదారులు పాల్గొన్నారు.

# పెద్దకడబూరులో జీఎస్టీపై తగ్గింపుపై బైక్ ర్యాలీ

**పెద్దకడబూరు, అక్టోబర్ 13 :**
జీఎస్టీ తగ్గింపుపై ఎంపీడీవో జయరాముడు ఆధ్వర్యంలో సోమవారం పెద్దకడబూరులో ఎన్ఆర్జీఎస్, ఐకెపి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మండల పరిషత్ కార్యాలయం నుంచి బస్టాండ్ ఆవరణం వరకు బైక్ ర్యాలీతో అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా ఎంపీడీవో జయరాముడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ రేట్లు తగ్గించడం వల్ల సామాన్య ప్రజలకు, చిన్న వ్యాపారులకు, రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జీఎస్టీ రేట్లు తగ్గడంతో ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగి కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ విదేశీ వస్తువులను విడచి స్వదేశీ వస్తువులను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ చంద్రశేఖర్, ఏపీఎం శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి దస్తగిరి, స్వచ్ఛ భారత్ మండల రిసోర్స్ కో ఆర్డినేటర్ నారాయణ, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జీఎస్టీ తగ్గింపుపై బైక్ ర్యాలీతో అవగాహన కల్పిస్తున్న దృశ్యం



జీఎస్టీ తగ్గింపుపై ఉపయోగాలను వివరిస్తున్న ఎంపీడీవో జయరాముడు

# బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

### ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయకుమారి..

**పెద్దకడబూరు, అక్టోబర్ 13 :**
బాలికలు అన్ని రంగాలలో రాణించాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయకుమారి, పీహెచ్ఎన్ సుశీల, పీహెచ్సీ లక్ష్మీ నరసమ్మ పిలుపునిచ్చారు. సోమవారం పెద్దకడబూరు గ్రామంలోని సచివాలయం - 2 నందు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలురతో సమానంగా బాలికలు చదువుతోపాటు అన్ని రంగాలలోను ముందుండాలని సూచించారు. తల్లిదండ్రులు తమ ఇళ్లలో బాలురతో సమానంగా బాలికలను చూడాలని కోరారు. బాలికల హక్కుల పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని హితవు పలికారు. ఆరోగ్యం పట్ల బాలికలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండే వరకు బాలికలకు వివాహం చేయకూడదని తల్లిదండ్రులను కోరారు. అన్ని విషయాల్లో బాలికలకు ఐసీడీఎస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఏ జ్యోతి, అంగన్వాడీ కార్యకర్తలు జయమ్మ, ఆదిలక్ష్మీ, సుకన్య, థెరిసమ్మ, వెంకటలక్ష్మి, ఆశావర్కర్లు, అంగన్వాడీ ఆయాలు, అధిక సంఖ్యలో బాలికలు పాల్గొన్నారు.



బాలికల సంరక్షణపై ప్రతిజ్ఞ చేస్తున్న ఐసీడీఎస్, వైద్య సిబ్బంది.



మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయకుమారి. అంతర్జాతీయ బాలికా దినోత్సవానికి హాజరైన బాలికలు



రాష్ట్రస్థాయికి ఎంపికైన కోటెకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

# రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన గ్రామీణ విద్యార్థులు

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 13:**
ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని కోటెకల్ గ్రామం నుంచి రాష్ట్రస్థాయికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల కర్నూలులో జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ సెలక్షన్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కోటేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వీరేంద్ర ఖో ఖో లో ,దీపిక కబడ్డి పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని మునుముందు రాష్ట్రస్థాయిలో కూడా గెలుపొంది పాఠశాలకు మరియు, గ్రామం కు మంచి పేరు తీసుకురావాలని ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి తెలియజేశారు అలాగే విద్యార్థులు రాష్ట్రస్థాయి లో ఎంపిక కావడానికి కృషి చేసిన ఫిజికల్ డైరెక్టర్లు, విజయకుమారి, గంగాధర్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఎం సి చైర్మన్, పాఠశాల సిబ్బంది విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయికి ఎంపికైన కోటెకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

# వైసీపీకి షాక్.. టీడీపీలోకి జంప్...

### ఎమ్మెల్యే డాక్టర్ బీవీ సమక్షంలో గోనెగండ్ల వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 13:**
గోనెగండ్ల వైసీపీ నాయకులు టీడీపీలోకి చేరారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సమక్షంలో వైసీపీ మండల ఉపాధ్యక్షులు రమణి కుమారి అనుచరులు దాదాపు 200 మంది టీడీపీలో చేరారు. కూటమి పథకాలకు ఆకర్షతులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారు పార్టీ బలోపేతం, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు. పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వారిని సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డిని భారీ గజమాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే డాక్టర్ బీవీని సన్మానిస్తున్న దృశ్యం



పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి

# నకిలీ మద్యాన్ని అరికట్టి ప్రజల ప్రాణాలు కాపాడండి

### నకిలీ మద్యం దండాపై సిబిఐతో దర్యాప్తు చేయించాలి ..

**కోసిగి, అక్టోబర్ 13:**
రాష్ట్రంలో ఇటీవల బట్టబయలు అయిన నకిలీ మద్యాన్ని అరికట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోసిగి మండల వైసీపీ ఇంచార్జి మురళీమోహన్ రెడ్డి, ఎంపిపి లవకుశ, ఈరన్న, నాడిగేని నాగరాజు, దలవాయి మంగమ్మ, బసిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే బాలానాగిరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం నాడు కోసిగిలో వైసీపీ నాయకులు భారీగా ర్యాలీ నిర్వహించి కోసిగి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించి ఎక్సైజ్ ఎస్సై సాగర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా మొలకలచెరువు, ఎన్టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం లో నకిలీ మద్యం తయారీ చేయడం బయట పడడం జరిగిందన్నారు.రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో నకిలీ మద్యం బయట పడినట్లు తెలిపారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నకిలీ మద్యం తాగి రాష్ట్రంలో ఇప్పటికే 421 మంది మరణించడం బాధాకరమని వారు అన్నారు. గత ప్రభుత్వం పారదర్శికంగా మద్యం పాలసీని అమలు చేసిందని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడగానే గత ప్రభుత్వం పెట్టిన మద్యం విధానాలను రద్దు చేసి వైన్ షాపులు పెంచడమే కాకుండా ప్రవేట్ వారికి అప్పగించి పర్మిట్ రూములను అనుమతించారు అన్నారు. విచ్చలవిడిగా బెల్టుషాపులు ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్రంలో నకిలీ మద్యం దందా వెనుక పెద్దల హస్తం ఉందన్నారు. నకిలీ మద్యం గుట్టును పూర్తిగా తేల్చేందుకు రాష్ట్రంలో ఉన్న మద్యం షాపులను, బెల్టుషాపులను విస్తృతంగా తనిఖీలు చేయాలని డిమాండ్ చేశారు నకిలీ మద్యంతో చనిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. మద్యం షాపులను తిరిగి ప్రభుత్వ మె నిర్వహించాలని పాఠశాల వద్ద,గుడుల వద్ద ఏర్పాటు చేసిన మద్యం బెల్టు షాపులను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఇందులో వైసీపీ నాయకులు ,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు



ఎక్సైజ్ ఎస్సైకి వినతిపత్రం ఇస్తున్న వైసీపీ నాయకులు

# ఈ మద్యం తాగితే అనారోగ్యం లేదా మరణం!

## నారా బ్రాండ్‌తో నరకమే .. అమాయకపు ప్రజల ఉసురు తీస్తున్న నకిలీ మద్యం.. నకిలీ మద్యాన్ని వెంటనే అరికట్టాలి .. నకిలీ మద్యం కేసును సిబిఐతో విచారించాలి.. ప్రొద్దుటూరులో పెద్ద ఎత్తున ర్యాలీ .. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి..

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 13 :**
రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ మద్యాన్ని వెంటనే అరికట్టడంతో పాటూ నకిలీ మద్యం తయారీ కేసును సిబిఐతో విచారణ చేయించాలని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వంలో ఎన్ బ్రాండ్స్ పేరుతో తయారు చేస్తున్న నకిలీ మద్యం పై రాష్ట్ర వ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నకిలీ మద్యానికి వ్యతిరేకంగా సోమవారం తలపెట్టిన శాంతియుత నిరసన ప్రొద్దుటూరులో వైయస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి నాయకత్వంలో స్థానిక మునిసిపల్ గాంధీ పార్క్ నుండి జమ్మలమడుగు రోడ్డు లోని ఎక్సైజ్ శాఖ పోలీస్ స్టేషన్ వరకు పట్టణ ప్రజలు, మహిళలు, వైయస్ఆర్సీపీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ విషయమై ఎక్సైజ్ సిఐ సురేంద్రా రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ ర్యాలీని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం కల్తీ మద్యం తాండవం చేస్తోందని, ఎన్ బ్రాండ్ పేరుతో తయారయ్యే ఈ మద్యం త్రాగితే అనారోగ్యం లేదా మరణం సంభవిస్తుందని వివరించారు. పేద, మధ్య తరగతి వారు త్రాగే తక్కువ ధర మద్యమే అధిక శాతం మొలకల చెరువులో నకిలీ తయారైందని తెలిపారు. కూటమి ప్రభుత్వం కేవలం ప్రజల నుండి ఆదాయాన్ని ఆశిస్తుందే తప్పా ప్రజల ప్రాణాలను గురించి ఆలోచించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యమైన మద్యం అందించి, సంక్షేమ పథకాలను అందిస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి అందుకు భిన్నంగా వ్యవహరించడం దారుణమని దుయ్యబట్టారు. ప్రజలు ప్రస్తుతం సంక్షేమ పథకాల గురించి కాకుండా కేవలం నకిలీ మద్యం అందించి తమ భర్తల, కుమారుల ప్రాణాలు బలిగొనరాదని కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. నకిలీ మద్యం కేసులో జయచంద్రారెడ్డిని, స్పిరిట్ సప్లై చేసిన బాలాజీ ని అరెస్టు చేయాలని, ఏపిలో బెల్ట్ షాపులు, పర్మిట్ రూం లు రద్దు చేయాలని, నకిలీ మద్యం ద్వారా మరణించిన వారికి ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నకిలీ మద్యం రాష్ట్ర వ్యాప్తంగా ఏయే బ్రాందీ షాపులకు సరఫరా అయిందో, దాని నుండి వచ్చిన డబ్బు ఎక్కడెక్కడికి వెళ్లిందనే విషయంలో సిబిఐ తో సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.


నకిలీ మద్యానికి నిరసనగా పాడె మోస్తున్న మహిళలు. పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి


ఎక్సైజ్ సీఐకి వినతి పత్రం అందజేస్తున్న వైసీపీ నాయకులు. మహిళా వైసిపి నాయకురాళ్లు


విత్తనాలను పరిశీలిస్తున్న ఏవో అమర్నాథ్ రెడ్డి

## ఎరువులు, విత్తనాల దుకాణాల్లో తనిఖీలు
### ఏవో అమరనాధరెడ్డి..

**దువ్వూరు, అక్టోబర్ 13:**
దువ్వూరులోని పలు విత్తనాల దుకాణాలను, రసాయనిక ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి అమరనాథ్ రెడ్డి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు దుకాణాల్లో మినుములు, నూగులు, మొక్కజొన్న, వివిధ రకాల విత్తనాలకు సంబంధించిన శాంపిల్స్ ను సేకరించారు. వీటిని ప్రభుత్వ ల్యాబ్ కు పంపుతున్నట్లు తెలిపారు. విత్తనాలు ప్రభుత్వం నిర్ణయించిన మేరకు విక్రయించాలని తెలిపారు . అక్కడి నుండి వచ్చిన నివేదికలను పరిశీలించి ఏవైనా లోపాలు ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని, ఎరువుల దుకాణదారులు, విత్తనాలను, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రసాయనిక ఎరువులను, విత్తనాలను విక్రయించాలని, ఎక్కువ ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా స్టాక్ బోర్డు, రిజిస్టర్లును పరిశీలించారు.

## కిశోర బాలికలకు ఆరోగ్యం పట్ల అవగాహన
### సూపర్ వైజర్ జమీలా..

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 13:**
కిషోర బాలికలకు ఆరోగ్యం పట్ల అవగాహన అవసరం ఎంతైనా ఉందని ఐసిడిఎస్ సూపర్వైజర్ జమీలా పేర్కొన్నారు. సోమవారం ప్రొద్దుటూరు అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని దస్తగిరిపేట సెక్టార్ లోని మున్సిపల్ ఉర్దూ హైస్కూల్లో కిశోర బాలికలకు పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆమె వివరించారు. ముఖ్యంగా పౌష్టికాహారం విశిష్టత గురించి వారికి కూలాంశంగా తెలియజేశారు. బాల్య వివాహాల వలన కలిగే నష్టాలను, సైబర్ సెక్యూరిటీ ఆవశ్యకత గురించి ఐసిడిఎస్ సూపర్ వైజర్ జమీలా వివరించారు. ప్రతి అంశంపైన అవగాహన పెంచుకోవాలని సూచించారు.అనంతరం ఈ విషయమై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ విజయ, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, పిల్లలు, వారి తల్లులు పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సూపర్వైజర్ జమీలా


సిల్వర్ మెడల్ అందుకుంటున్న లహరి

## రాష్ట్రస్థాయి తైక్వాండోలో శ్రీ శిరిడి సాయి విద్యార్థినికి సిల్వర్ మెడల్

**దువ్వూరు, అక్టోబర్ 13:**
రాష్ట్రస్థాయి టైక్వాండలో పోటీలు అక్టోబర్ 11, 12 తేదీలలో బాపట్ల జిల్లా పేటెర్లోని జడ్పీహెచ్ఎస్‌లో జరిగాయి. రాష్ట్రస్థాయి 69వ ఎస్‌జిఎఫ్ఐ ( స్కూల్ గేమ్స్ నేషనల్ ఆఫ్ ఇండియా) అండర్-14 బాలికల విభాగంలో దువ్వూరులోని శ్రీ షిరిడి సాయి హైస్కూల్‌లో ఏడవ తరగతి చదువుతున్న కె. సంజీవ లహరి రాష్ట్రస్థాయిలో రాష్ట్రస్థాయిలో సిల్వర్ మెడల్ సాధించిందని విన్ టైక్వాండో స్పోర్ట్స్ అకాడమీ కోచ్ , మాస్టర్ మారుగాని సుధీర్ కుమార్ తెలిపారు. ఈ విజయం పట్ల శిరిడి సాయి హై స్కూల్ కరస్పాండెంట్ సి ఎల్ యన్ లోకేష్ హెడ్మాస్టర్ యం. మస్తాన్, ఏఓ నరేష్, మరియు తల్లిదండ్రులు విజయం పట్ల హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## గోల్డ్‌లోన్ క్యాష్ కౌంటర్ రూమ్, లాకర్ రూమ్ ప్రారంభం
### టీడీపీ ఇంచార్జ్ పుత్తా నరసింహా రెడ్డి.. డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ..

**బద్వేలు, అక్టోబర్ 13 :**
పెండ్లిమర్రి మండలం వెల్లటూరు వ్యవసాయ సహకార సంఘం బ్యాంక్‌లో నూతన గోల్డ్‌లోన్ క్యాష్ 'కౌంటర్ - రూమ్ , బ్యాంక్ లాకర్ రూమ్‌ను టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమలాపురం టీడీపీ ఇంచార్జ్ పుత్తా నరసింహా రెడ్డి , డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ప్రారంభించారు. అనంతరం రైతులను ఉద్దేశించి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమలాపురం టీడీపీ ఇంచార్జ్ పుత్తా నరసింహా రెడ్డి మాట్లాడుతూ రైతు సోదరుల కోసం బ్యాంక్ రుణాలు, వివిధ రూపాలలో రైతు లోన్స్, ఎడ్యుకేషన్ లోన్ , హౌస్ లోన్ వ్యవసాయ బ్యాంక్ ద్వారా పావలా వడ్డీ కే పొందవచ్చు అన్నారు. రైతులు తీసుకున్న లోన్ సకాలం లోన్ చెల్లించి అధిక రుణాలు తీసుకోవచ్చు అన్నారు . డీసీసీబి చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి మాట్లాడుతూపెద్దలు నరసింహా రెడ్డి వెల్లటూరులో నూతన కోల్డ్ స్టోరేజ్ గోడౌన్ అడిగారని, అధికారులతో మాట్లాడి మంజూరు చేయిస్తామన్నారు.


టీడీపీ ఇంచార్జ్ పుత్తా నరసింహా రెడ్డి, డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

అంతే కాకుండా నూతన సహకార బ్యాంక్ షాపింగ్ కొంప్లెక్స్ , నూతన బ్యాంక్ నిర్మాణానికి త్వరలో భూమి పూజ చేస్తామన్నారు. రైతులకు తక్కువ వడ్డీకే గోల్డ్ లోన్ ఇస్తామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చూసుకోవాలి అని మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు.


వెల్లటూరు వ్యవసాయ సహకార సంఘం బ్యాంక్‌లో లాకర్ రూమ్ ప్రారంభిస్తున్న టీడీపీ ఇంచార్జ్ పుత్తా నరసింహా రెడ్డి, డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి. సమావేశంలో మాట్లాడుతున్న మంచూరు

## జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబానికి మేలు
### ప్రతి దుకాణం ముందు జిఎస్టి తగ్గింపు వివరాలు ఉంచాలి

**నందలూరు, సెప్టెంబర్ 13:**
జిఎస్టి తగ్గింపుతో ప్రతి కుటుంబానికి మేలు చేకూరుతుందని ఎంపీపీ మేడ విజయభాస్కర్ రెడ్డి ఎంపీడీవో రాధాకృష్ణన్ పేర్కొన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయం నందు జిఎస్టి పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబానికి కనీసం 6 వేల రూపాయల నుండి 15 వేల వరకు ఆదా కలుగుతుందని, ప్రతి దుకాణం ఎదుట తగ్గించిన జిఎస్టి వివరాలు తెలిపే విధంగా బోర్డులు తయారు చేయాలని , ఇందుకు ప్రతి దుకాణదారులతో పాటు ప్రజలు కూడా జిఎస్టి తగ్గింపు వల్ల తాము పొందుతున్న ఆదాను తెలుసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అమరేశ్వరి, పిఓపిఆర్డి సునీల్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.


జీఎస్టీపై అవగాహన కల్పిస్తున్న ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి

# నారావారి కల్తీసారా పాలన నశించాలంటూ పాతపట్నంలో పోరుబాట

## రెడ్డి శాంతి ఆధ్వర్యంలో వైకాపా శ్రేణుల నిరసన..

**పాతపట్నం, అక్టోబర్ 13:**
బివైయస్ఆర్సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు సోమవారం నారా వారి కల్తీ సారా పాలన నశించాలని డిమాండ్ చేస్తూ పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో రెడ్డి శాంతి ఆధ్వైర్యంలో పోరుబాట కార్యక్రమం చేపట్టారు. బిఈ సంధర్భంగా రెడ్డి శాంతి మాట్లాడుతూ రాష్ట్రంలో నకిలీ మద్యంతో కూటమి ప్రభుత్వం అమాయక ప్రజల ప్రాణాలను బలి తీస్తుందని మండిపడ్డారు. ఓటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కాలం గడుస్తున్న ఎన్నికల్లో ఇచ్చిన అబద్ధపు హామీలు నెరవేర్చకుండా అధికారం చేపట్టిన నాటి నుండి ధనదాహమే తప్ప ప్రజలకు మేలు చేసే కార్యక్రమం ఏమి చేయడం లేదని రైతుల పట్టుకుట్టి ఊరియా బస్తా 250 రూపాయలు ఉన్న బస్తాలు వేయి రూపాయలకు బ్లాక్ మార్కెట్లో అమ్ముకుని రైతులను నట్టేట ముంచింది మీ ప్రభుత్వంలోనే కదా
రాష్ట్రాన్ని చంద్రబాబు ఎన్ బ్రాండ్ కల్తీ మద్యంతో ముంచెత్తుతున్నారు. పరిశ్రమలు తీసుకొస్తామని చెప్పిన చంద్రబాబు , నారా లోకేష్ తనవాళ్లతో కల్తీ మద్యం తయారు చేసే ఫ్యాక్టరీలు ఏర్పాటు చేసి విషాన్ని ప్రజలకు అమ్ముతున్నారు. చీప్ లిక్కర్ పేరిట అమ్ముతున్న రూ. 99 మద్యం బ్రాండ్లు అన్నీ కల్తీ వెనని ఇప్పుడు గల్లీ గల్లీకి బెల్ట్ షాపులను ప్రోత్సహించి నకిలీ మద్యంతో ఏరులా పారిస్తున్నది మీ ప్రభుత్వంలోనే కదా చంద్రబాబు . .నకిలీ మద్యం తయారీని బాబు సర్కార్ కుటీర పరిశ్రమలా మర్చిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కల్తీ లిక్కర్ వ్యవహారం వెలుగుచూసినా అందులో నిందితులంతా తెలుగుదేశం పార్టీ నాయకులే ఉంటున్నారని అందుకే లిక్కర్ షాపులు, బెల్ట్ షాపుల్లో ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించకుండా చూసీచూడనట్టు వదిలేస్తున్నారని ఆరోపించారు.
కల్తీ లిక్కర్ తయారు చేస్తూ ఆధారాలతో సహా అడ్డంగా దొరికిపోయి కూడా ఎల్లో మీడియాను అడ్డం పెట్టుకుని వైయస్ఆర్సీపీ మీద నిందలు మోపడం సీఎం చంద్రబాబు దిగజారుడుతనానికి నిదర్శనం అని ఆగ్రహం వ్యక్తం చేశారు ఆనాడు ఎన్నికల ముందు ఏ సభలో చూసిన డిప్యూటీ సీఎం పవన్ నాయుడు కళ్ళు తాగిన కోతిలా ఊగిపోతూ మద్యపాన ప్రియుల పొట్ట కొట్టవు జగన్ అని విర్రవీగిపోయావే ఈరోజు కూటమిపాలనలో కల్తీ మద్యంతో అడ్డంగా దొరికి పోయేసరికి ఎందుకు ప్రశ్నించలేకపోతున్నవు. ఇప్పుడు ప్రజలు గుర్తుకు రాలేదా అని ఎద్దేవా చేశారు.
నకిలీ మద్యం గుట్టు పూర్తిగా తేల్చేందుకు వెంటనే రాష్ట్రవ్యాప్తంగా వైన్‌షాప్‌లు, పర్మిట్‌రూమ్‌లు, బార్లు, బెల్టుషాపుల్లో ఎక్సైజ్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేసి, దీని వెనక ఎంత పెద్దవారున్నా అరెస్టుచేయాలని, నకిలీ మద్యంపై తక్షణమే సీబీఐ దర్యాప్తు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.
రాష్ట్రంలో విచ్చలవిడిగా ఏరులే పారుతున్న నకిలీ, కల్తీ మద్యం వల్ల చనిపోయిన వారిని గుర్తించి, వారి కుటుంబాలను ఆదుకునేలా కూడా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు.
అనంతరం పాతపట్నం ప్రొహిబిషన్ %ѕ% ఎక్సైజ్ కార్యాలయ అధికారులకు నాయకులు, మహిళలతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ఈ నిరసన కార్యక్రమం ద్వారా పాతపట్నం వైయస్ఆర్సీపీ కార్యకర్తలు ప్రజా సమస్యలపై స్పందిస్తున్నారనే సంకేతం కనిపిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా కల్తీ మద్యం సమస్య ప్రజారోగ్యానికి ప్రమాదంగా మారిన వేళ, రెడ్డి శాంతి డిమాండ్లు ప్రజాభావనను ప్రతిబింబిస్తున్నాయి. వైసీపీ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని తీసుకొచ్చిందని కార్యకర్తలు అనుకుంటున్నారు..


ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం సమర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం సమర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

## నేడు జీఎస్టీపై టిడిపి శ్రేణులకు అవగాహన సదస్సు
### మాజీ మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు అమర్ నాథ్ రెడ్డి



**అట్లూరు, అక్టోబర్ 13:**
ఎన్డీఏ ప్రభుత్వం నూతనంగా జిఎస్టి సంస్కరణలు తీసుకొచ్చిన శుభ సందర్భంగా 17 రకాల స్లాబ్లో ఉండే జీఎస్టీ ని కేవలం రెండు రకాల స్లాబుల్లోకి తీసుకు రావడం శుభ పరిణామమని, ఈ జీ ఎస్టీ పై నేడు బద్వేల్ లో టీడీపీ బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తనయుడు యువ నాయకుడు రితిష్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు అట్లూరు మండల మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బోవిల్ల.అమర్నాథరెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు అత్యధికంగా ఉపయోగించే నిత్యావసరాలపై జీఎస్టీని భారీగా తగ్గించిన నేపథ్యంలో లిజిఎస్టి సంస్కరణలపై ఈ రోజు అవగాహన సదస్సు నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. మంగళవారం ఉదయం 10 బద్వేల్ లో తెలుగుదేశం పార్టీ బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ, రితిష్ రెడ్డి కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులకు, వ్యాపారులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమం అనంతరం బద్వేల్ పట్టణంలో వ్యాపారులతో ర్యాలీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో వ్యాపారులు హాజరు కావాలని ఈ సందర్భంగా అమర్నాథ్ రెడ్డి కోరారు.

## సీఎం చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి
### మండల సీనియర్ నాయకులు బోవిల్ల. నందగోపాల్ రెడ్డి.. మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి..




**అట్లూరు, అక్టోబర్ 13:**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని అట్లూరు మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బోవిల్ల. నంద గోపాల్ రెడ్డి, అట్లూరు మండల మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బోవిల్ల. అమర్నాథ్ రెడ్డి లు అన్నారు. సోమవారం వారు కొండూరు గ్రామంలో నందగోపాల్ రెడ్డి నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు అదనంగా అన్న క్యాంటీన్లు, ఆటో డ్రైవర్లకు నగదు అందించారని పేర్కొన్నారు.
బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తనయుడు రితీష్ రెడ్డి ఆదేశాలతో అట్లూరు మండలంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ చొరవతో 16,347 మందికి డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతున్న ఏకైక సీఎం చంద్రబాబు నాయుడు నాయుడే అని నందగోపాల్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డిలు పేర్కొన్నారు.

# కేతిరెడ్డి జన్మదినంను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు

**బత్తలపల్లి, అక్టోబర్ 13:**
ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం పలు గ్రామాల్లో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేశారు. మండలంలోని వెంకటగారిపల్లి, ఈదుల ముష్టూరు, గుమ్మల్లకుంట గ్రామాలలో పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన బర్డే కేక్ ను నాయకులు కట్ చేశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి.. కేతిరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఎంపీపీ బగ్గిరి బయపరెడ్డి, వైఎస్సార్సీపీ మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, నాయకులు ఈదుల ముష్టురు నరసింహారెడ్డి మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో పాటు పడ్డారన్నారు. గుడ్ మార్నింగ్ ధర్మవరం కార్యక్రమంతో దేశంలోనే ఎంతో ప్రాముఖ్యతను సంపాదించుకున్నారన్నారు. అలాంటి వ్యక్తి తిరిగి ఎమ్మెల్యేగా రావాలంటూ కోరుకుంటూ సంజీవపురం సమీపంలోని కాటికోటేశ్వరక్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 116 నారికేళాలను కొట్టారు. అంతకు మందు ఆలయానికి ఉన్న 94 మెట్లుకు పసుపు కుంకుమ పెట్టి ప్రతి మెట్లకు నారికేళాలను కొట్టారు. ఈ కార్యక్రమంలో సుధాకరరెడ్డి, పాటిల్ రామ్మోహన్రెడ్డి, ఈశ్వరయ్య, దేవ, నవీన్, కొట్టాల చంద్ర, సాంబశివుడు. సాయి, తులసీనాథ్, సాకే లింగ తదితరులు పాల్గొన్నారు.


కాటి కోటేశ్వర క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఈదుల ముష్టూరు వైఎస్ఆర్సిపి నాయకులు


కేక్ కట్ చేస్తున్న మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు

# విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడొద్దు

## ఫినెక్స్ గ్లోబుల్ పాఠశాల అనుమతి అడ్డంకులపై ఆందోళన.. 150 మంది విద్యార్థుల చదువు ప్రశ్నార్థకం.. రోడ్డెక్కిన తల్లిదండ్రులు.. కూడలిలో ట్రాఫిక్ స్తంభన..

**బత్తలపల్లి, అక్టోబర్ 13:**
ఫినెక్స్ గ్లోబుల్ పాఠశాల అనుమతుల విషయంలో కొందరు ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు, రాజకీయ నాయకులు అడ్డంకులు సృష్టిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో 150 మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. పాఠశాలను మూసివేయాలని అధికారులు సూచించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం తీవ్ర ఆందోళనకు దిగారు. ?వివరాలు.. బత్తలపల్లిలో ఈ విద్యా సంవత్సరం ఫినెక్స్ గ్లోబుల్ పాఠశాల ప్రారంభమైంది. ఇందులో ఇప్పటికే 150 మంది విద్యార్థులు అడ్మిషన్లు తీసుకున్నారు. పాఠశాల నిర్వహణకు సంబంధించి అధికారులు నుంచి ఎలాంటి సమస్యలు లేనప్పటికీ, కేవలం స్థానికులు కాదనే కారణంతో బత్తలపల్లిలోని ఇతర ప్రైవేట్ పాఠశాలల నిర్వహకులు కొందరు రాజకీయ నాయకులను ఉపయోగించి పాఠశాల నిర్వహణకు అడ్డంకులు సృష్టిస్తున్నారని యాజమాన్యం ఆరోపించింది. ముఖ్యంగా, ఈ నెల 22వ తేదీ వరకు ఆన్‌లైన్ గడువు ఉన్నప్పటికీ, దానికి అడ్డుపడుతున్నారని తెలిపారు.?ఈ నేపథ్యంలో, పాఠశాలను మూసివేయాలని అధికారులు సూచించడంతో, యాజమాన్యం నిస్సహాయత వ్యక్తం చేసింది. విద్యార్థులను వేరే పాఠశాలలో చేర్చాలని తల్లిదండ్రులకు సూచించింది. దీనిపై ఆగ్రహించిన విద్యార్థుల తల్లిదండ్రులు, తాము ఏ పాఠశాలలో చేర్చమని, ఇక్కడే చదివిస్తామని నిరసనకు దిగారు. తమ చేతుల్లో ఏమీ లేదని యాజమాన్యం చెప్పడంతో, విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలతో కలిసి కూడలికి చేరుకుని ధర్నా నిర్వహించారు. దీంతో ట్రాఫిక్ స్థంభించింది. సమాచారం అందుకున్న ఎస్ఐ సోమశేఖర్ కూడలికి చేరుకుని ఆందోళన కారులతో మాట్లాడారు. ఇక్కడ ఆందోళన వద్దని, స్టేషన్‌కు వస్తే చర్చిద్దామని నచ్చజెప్పడంతో, తల్లిదండ్రులు నిరసన విరమించి స్టేషన్‌కు చేరుకున్నారు. స్టేషన్‌లో ఎస్ఐ సోమశేఖర్ మాట్లాడుతూ... ఈ సమస్య జిల్లా అధికారుల పరిధిలో ఉంది కాబట్టి, విద్యార్థుల తల్లిదండ్రులు వారినే కలిసి తమ సమస్యను వివరించాలని సూచించారు. ఈ అడ్డంకుల వైఖరిపై తక్షణమే జిల్లా అధికారులు స్పందించి, తమ పిల్లల భవిష్యత్తును కాపాడాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు.


కూడలిలో నిరసనకు దిగిన విద్యార్థుల తల్లిదండ్రులు


విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎస్ఐ సోమశేఖర్


పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎంఇఓ శ్రీధర్

# ఎఫ్ ఏ-2 ప్రశ్నపత్రాలు పరిశీలించిన ఎంఈఓ శ్రీధర్

**రొళ్ల, అక్టోబర్ 13 :**
మండల పరిధిలోని రత్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పి.గొల్లహట్టి ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న అసెస్మెంట్-2 ప్రశ్నపత్రాలను సోమవారం ఎంఈఓ ఎస్.ఎన్ శ్రీధర్ పరిశీలించారు.ఈ సందర్భంగా వారు పాఠశాలకు హాజరై విద్యార్థులు రాసిన జవాబు పత్రాలను అసెస్మెంట్ పుస్తకాల యందు చక్కగా రాయాలని సూచించారు ట్రయల్ ప్రశ్నపత్రాలను ఉపయోగించి విద్యార్థులు స్థాయిలో టూల్ రెండు నందు నిర్ధారణ చేయాలని ప్రశ్నపత్రాలను ఉన్నత పాఠశాల వారు గంట ముందు ఎంఆర్సి నుండి తీసుకువెళ్లాలని.ప్రాథమిక పాఠశాల వారు ఆయా క్లస్టర్ నందు గంట ముందు పరీక్ష పత్రాలను తీసుకెళ్లన్నారు పరీక్షలను సజావుగా నిర్వహించి ఏ విధమైన ఇబ్బందులు లేకుండా జాగ్రత్త వహించాలని ప్రశ్నపత్రాలను ఎట్టి పరిస్థితులను సామాజిక మాధ్యమాలు పంపించకూడదని తెలియజేశారు.


టపాకాయల అంగళ్ల ఏర్పాటుకు స్థల పరిశీల చేస్తున్న తతహసీల్దార్ సిబ్బంది

# అనుమతి లేకుండా టపాకాయలు అమ్మితే కఠిన చర్యలు

## తహసిల్దార్ లక్ష్మీ నరసింహ..

**అమరాపురం, అక్టోబర్ 13:**
అమరాపురం మండలంలో దీపావళి పండుగ సందర్భంగా అనుమతి లేకుండా టపాకాయలు అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ లక్ష్మీ నరసింహా%శీ% హెచ్చరించారు. సోమవారం టపాకాయల అంగళ్లు ఏర్పాటుకు 5 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. గ్రామానికి దూరంగా అంగళ్లు ఏర్పాటు చేసుకోవాలని మండలంలో వివిధ గ్రామాల్లో ఎక్కడ అనుమతి లేనిదే టపాకాయలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. అనంతరం అమరాపురం గ్రామం నుండి దూరంగా హేమావతి రోడ్డు భాగంలో టపాకాయ్ అంగళు ఏర్పాటుకు స్థల పరిశీలన తహసిల్దార్ లక్ష్మీనరసింహ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. ఇన్సెంటిపాల్, వీఆర్వోలు తదితరులు ఉన్నారు.

# ఆదర్శ పాఠశాలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్ నియామకం

## సి.విజయలక్ష్మి బాధ్యతల స్వీకరణ.. స్వాగతం పలికిన ఉపాధ్యాయ బృందం .. విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం..

**అగళి, అక్టోబర్ 13:**
మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 12 ఏళ్లుగా ఇప్పటివరకు ఎన్నో ఆటుపోట్లతో ఇన్చార్జి ప్రిన్సిపాళ్లు విధులు నిర్వర్తించారు. సోమవారం రెగ్యులర్ ప్రిన్సిపల్ గా సి.విజయలక్ష్మి ను, సైన్స్ టీజీటీగా కరిష్మా భాయి ను ప్రభుత్వంనియామకం చేపట్టడంతో ఆదర్శ పాఠశాల కళాశాల ఉపాధ్యాయ బృందం వారికి స్వాగతం పలికి సన్మానం సభను ఏర్పాటుచేసి ఆ ఇద్దరికి శాలువా కప్పి,పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విజయలక్ష్మి మాట్లాడుతూ అధ్యాపక బృందం సమన్వయ సహకారం అందిస్తారని ఆశిస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, తదితర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



బాధ్యతలు చేపడుతున్న ప్రిన్సిపాల్ సి.విజయలక్ష్మి


సన్మానించిన ఉపాధ్యాయ బృందం

# పంట కోత ప్రయోగాల నిర్వహణపై అవగాహన

**నంబులపూలకుంట, అక్టోబర్ 13:**
మండల కేంద్రంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో రైతు సేవా కేంద్ర సిబ్బందికి సోమవారం పంట కోత ప్రయోగాలపై శిక్షణ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి వి. లోకేశ్వర రెడ్డి మరియు సహాయ గణాంక అధికారి గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖరీఫ్ 2025 సంబంధించి సహాయ గణాంక అధికారి మాట్లాడుతూ ఈ పంట కోత ప్రయోగాలు చేయడం వలన దిగుబడి ఆధారిత భీమా పంటలు అయినటువంటి కంది, వరి, మొక్కజొన్న, రాగి మరియు ఆముదం మొదలగు పంటలకు పంటకోత ప్రయోగాల వలనే రైతులకు భీమా వర్తిస్తుందని వారు తెలియజేశారు. ఇటువంటి కచ్చితత్వమైన గణాంక పద్ధతుల వలన మన దేశ జిడిపి గానీ, విదేశీ మారక విలువలలో గానీ, దేశీయ ఉత్పత్తుల ఎగుమతి దిగుమతులలో గానీ, ధాన్యం సేకరణలో గానీ ఇటువంటి గణాంకాల పాత్ర ఎంతో దోహదపడతాయని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఈ ఖరీఫ్ 2025 కు సంబంధించి వేరుశనగ పంట యొక్క పంట కోత ప్రయోగాలు అన్ని గ్రామాలలో పూర్తి చేసామని వారు తెలియజేశారు. కంది పంట సంబంధించి పంట కోత ప్రయోగాలు జనవరి మాసంలోపు పూర్తి చేస్తామని వారు తెలిపారు. చివరిగా శిక్షణ అనంతరం వేరుశనగ సాగుచేసిన రైతు భాస్కర్ రెడ్డి పొలంలో పంట కోత ప్రయోగం చేసే విధానాన్ని రైతు సేవా కేంద్రం సిబ్బందికి ప్రయోగాత్మకంగా వివరించడం జరిగింది. అలాగే ఈ పంట నమోదు అనేది ఈనెల 25 లోపు పూర్తి చేయాలని రైతు సేవా కేంద్రం సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి , సహాయ గణాంక అధికారి తో పాటు రైతు సేవా కేంద్ర సిబ్బంది నరసింహారెడ్డి, కృష్ణా నాయక్, నారాయణస్వామి, సునీత, మరియు రైతులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి


రైతు భాస్కర్ రెడ్డి పొలంలో పంట కోత ప్రయోగాలపై రైతు సేవా కేంద్ర సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న సహాయ గణాంకాధికారి గంగాధర్



యోగానంద్‌ను సన్మానిస్తున్న మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ. కేక్ తినిపిస్తున్న టిడిపి నాయకులు



సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ బాలప్రణీత్ రెడ్డి

# సిపిఆర్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు

**రొళ్ల, అక్టోబర్ 13 :**
స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోను సామాజిక ఆరోగ్య కేంద్రంలో ను సోమవారం మండల వైద్యాధికారి డాక్టర్.బాల ప్రణీత్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికృష్ణ అధ్యక్షతన ఆసుపత్రి సిబ్బందికి విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా హృదయ స్పందన,చాతి నొప్పి వచ్చినప్పుడు,ఛాతి భాగంలో బిగుతుగా నొప్పి ఏర్పడినప్పుడు చేయవలసిన ప్రథమ చికిత్స గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు.అదేవిదంగా సీజనల్ వ్యాధులు,వ్యక్తిగత పరిశుభ్రత పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి కమిటీ సభ్యులు రమేష్ గౌడు బ్యాడగేరి కాంతరాజు ఉపాధ్యాయులు మహాదేవప్ప, యంజారప్ప డాక్టర్లు సోయాబ్,సుచిత విద్యార్థులు పాల్గొన్నారు..



వైద్యసిబ్బందికి అవగాహన కల్పిస్తున్న డాక్టర్ బాలప్రణీత్ రెడ్డి

# మాజీ ఉపరాష్ట్రపతి నుంచి ఉత్తమ ప్రతిభా అవార్డు అందుకున్న తనుశ్రీ

**అమరాపురం, అక్టోబర్ 13:**
అమరాపురం శ్రీ సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న తనుశ్రీ చేసిన నృత్య ప్రదర్శనకు ఉత్తమ ప్రతిభ అవార్డును మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అందజేసినట్లు హుదుగుర్ గ్రామానికి చెందిన తల్లితండ్రులు తిప్పేస్వామి శోభ కుటుంబ సభ్యులు తెలిపారు. హైదరాబాదు ఎం.సి.ఆర్. ఆడిటోరియంలో జాన్సన్ పబ్లికేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వివిధ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులలో నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఫైనల్ టాలెంట్ ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తనుశ్రీ చేసినటువంటి నృత్య ప్రదర్శనకు ప్రతిభ అవార్డు బహుమతి వచ్చినట్లు తల్లిదండ్రులు తిప్పేస్వామి శోభ తెలిపారు. ఆదివారం ప్రథమ బహుమతి ప్రధానంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా అవార్డు ప్రశంస పత్రం అందుకున్నట్లు తెలిపారు. ఆ విద్యార్థికి బహుమతి రావడం వల్ల పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తనుశ్రీ ని అభినందించారు.


తనుశ్రీ నృత్య ప్రదర్శన



మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు నుంచి ఉత్తమ ప్రతిమ అవార్డు ప్రశంస పత్రాన్ని అందుకుంటున్న తనుశ్రీ, తల్లితండ్రులు తిప్పే స్వామి శోభ

# ఘనంగా యువ నాయకులు యోగానంద జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు అభిమానులు ..

**రోళ్ల, అక్టోబర్ 13 :**
రోళ్ల మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మురళి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల పరిపాలన అధికారి యోగానంద జన్మదిన వేడుకలను సోమవారం స్థానిక సింగల్ విండో కార్యాలయం లో మండల టిడిపి నాయకులు, అభిమానుల మధ్య ఘనంగా జరుపుకొన్నారు. ఈసందర్భంగా యోగానంద్ కు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచి పెట్టారు. యోగానంద్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు వందేళ్లు జరుపుకోవాలని మరింత ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాక్షించారు. ఈకార్యక్రమంలో మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, రాష్ట్ర వక్కలిగా సాధికార కన్వీనర్ విఎం పాండురంగప్ప, రాష్ట్ర ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ, మండల పార్టీ కన్వీనర్ జి కె ఈరన్న, మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్,మాజీ క్లస్టర్ ఇంచార్జ్ భరత్,టి ఎన్ టి యూ సి జిల్లా ఉపాధ్యక్షులు మూర్తి, నియోజకవర్గ ఎస్ సి సెల్ ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, వైస్ సర్పంచ్ రాజు,యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్,పంచాయతీ అధ్యక్షులు నాగేంద్ర, నాయకులు మారన్న, నాగేంద్ర, నాగరాజు, శ్రీరంగ, గోవిందరాజు, నారాయణ, డీలర్ మూర్తి, పాల్గొన్నారు.


యోగానంద్ ను సన్మానిస్తున్న వక్కలిగా సాధికార కన్వీనర్ విఎం పాండురంగప్ప



యోగానంద్ ను సన్మానిస్తున్న మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్. కేక్ కట్ చేస్తున్న యోగానంద్



అగాపే ఆశ్రమంలో అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

# అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి, అక్టోబర్ 13 :**
యాడికి మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో సోమవారం చందన ప్రాంతంలో నివాసముంటున్న వలిపి రెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి, భార్య పార్వతి కుమారులు సాయినాథ్ రెడ్డి, గణేష్ రెడ్డి కూతురు ప్రశాంతి, అల్లుడు సుధీర్ రెడ్డి మనవరాలు శాన్వి వీరి కుటుంబము అగాపే ఆశ్రమంలోని నిరాశ్రయులకు అన్నదానం ఏర్పాటు చేశారు.ఎంతోమంది ఆశ్రమంలోనికి వచ్చి అన్నదానం చేస్తున్నారు.ఏ సందర్భము లేకపోయినా పెట్టాలి అని ఆశ మాలో కలిగింది. అందుకే వెంటనే అగాపే ఆశ్రమంలో ఉంటున్న వారందరికీ భోజనాలు సిద్ధపరిచి కుటుంబమంతా కలిసి అన్నదానము చేశారు.వారి బంధుమిత్రులు కూడా పాల్గొన్నారు.ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.



వివోఏ శ్రీరాములలును సన్మానిస్తున్న ఏపిఎం శివకుమార్ రెడ్డి

# స్త్రీశక్తి మండల సమైఖ్య 21వ వార్షిక మహాసభ

**పెద్దపప్పూరు, అక్టోబర్ 13:**
పెద్దపప్పూరు మండలం స్త్రీశక్తి మండల సమైఖ్య 21వ వార్షిక మహాసభ సందర్భంగా కొట్టాలపల్లి గ్రామం కోకిల గ్రామైక్య సంఘంలో వివోఏగా విధులు నిర్వహిస్తున్న శ్రీరాములుకి సన్మాన కార్యక్రమం జరిగింది. అదే విధంగా సీనియర్ వివోఏలు పకీరప్ప వెంకటరమణ, ఓబుల రాజు, కొల్లాయమ్మను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోకిల గ్రామయిక సంఘం అధ్యక్షురాలు నాగరత్నమ్మ, సెక్రటరీ లీలావతి, స్త్రీశక్తి మండల సమైక్య అధ్యక్షురాలు విజయలక్ష్మి, సెక్రటరీ సరస్వతి హాజరయ్యారు.ఈ వార్షిక మహాసభ కార్యక్రమంలో కొత్తగా మండల సమైక్య ఓబీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపప్పూరు మండల ఏపీఎం శివకుమార్ రెడ్డి ,సీసీలు, వివోఏలు, మండల సమైక్య అకౌంటెంట్, అన్ని గ్రామ సంఘాల ఓబీలు పాల్గొన్నారు.

# హంద్రీనీవా కాలువలో వ్యక్తి గల్లంతు

**ఆత్మకూరు, అక్టోబర్ 13:**
ఆత్మకూరు మండలం పంపనూరు వద్ద హంద్రీనీవా కాలువలో కురుగుంట గ్రామానికి చెందిన నాగభూషణం సోమవారం హంద్రీనీవా కాలువలో పడిపోయి గల్లంతయ్యాడు. పోలీసులు బంధువులు గాలింపు చర్యలు చేపట్టారు. జీడిపల్లి లో బంధువుల ఇంటిలో కర్మకాండలకు వెళ్లి వస్తూ కాలువలో స్నానం చేసేందుకు దిగి నీటి ప్రవాహానికి కొట్టుకొని పోయినట్లు తెలుస్తోంది.





# నూతనంగా 18 మంది ఉపాధ్యాయుల బాధ్యతలు స్వీకరణ

### ఎంఈఓ-2 చంద్రశేఖర్ నాయుడు..

**అగళి, అక్టోబర్ 13:**
మెగా డిఎస్సిలో ఎంపికై అగళి మండలంలో నూతనంగా 18 మంది ఉపాధ్యాయులు వివిధ పాఠశాలలో సోమవారం బాధ్యతలు తీసుకున్నట్లు ఎంఈఓ లు ఎంఈఓ 1 కృష్ణమూర్తి రాజు, ఎంఈఓ 2 చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. మధూడి ఉన్నత పాఠశాలకు 8 మంది ఇనుగులూరు ఉన్నత పాఠశాలకు నలుగురు ఆర్జిపల్లి ఉన్నత పాఠశాలకు ముగ్గురు అగళి మోడల్ పాఠశాలకు ఒక రెగ్యులర్ ప్రిన్సిపల్ ఒక సైన్స్ టీచర్ అగలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఒక ఉపాధ్యాయుడు మొత్తం 18 మంది ఉపాధ్యాయులు బాధ్యతలు తీసుకున్నట్లు వారు తెలిపారు.

## నాణ్యమైన విద్య కల్పించడమే

# కూటమి ప్రభుత్వం లక్ష్యం

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు..



శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులకు శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యార్థినీ విద్యార్థులు

**డి హిరేహాల్, అక్టోబర్ 13**
నాణ్యమైన విద్య మెరుగైన సదుపాయాలు భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు స్పష్టం చేశారు. డి హీరేహాల్ మండలం మురడి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయుల పరిచయ వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యా బోధనపై ఉపాధ్యాయులకు విద్యార్థులకు కొన్ని సూచనలు తెలియజేశారు. 2025 డీఎస్సీ ఎంపికలో టీచర్ పోస్ట్ పొందిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయుల ఎంపికలో ఎక్కువ శాతం మంది ఉపాధ్యాయులను రాయదుర్గం నియోజకవర్గానికి కేటాయించడం విద్యాశాఖమంత్రి లోకేష్ కు అలాగే జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మారుమూల ప్రాంతమైన ఈ రాయదుర్గం ప్రాంతంలో సామాజిక పరిస్థితులు వెనుకబాటుతనం ఉండటం వలన అధిక సంఖ్యలో ఉపాధ్యాయులను నియమించి విద్య బలోపేతానికి చేయాలని విద్యాశాఖ మంత్రి లోకేష్ కు జిల్లా కలెక్టర్ కు పలు దఫాలుగా విన్నవించుకున్నట్లు ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం లో ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానంలో పేదరికంపై పోరులో ఓ గొప్ప ఆయుధంగా ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే కాలువ అన్నారు. 21వ శతాబ్దపు అవసరాలు విద్య విధానం తీరుస్తుందని ఆయన పేర్కొన్నారు. మాతృభాషలో విద్యభ్యాసం వల్ల విద్యార్థుల ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు అన్నారు. నూతన విద్యా విధానం ప్రాంతీయ భాష లో బోధనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తుందని ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు తెలిపారు. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైన సమయంలో రాయదుర్గం నియోజకవర్గం లో కేవలం 315 ఉపాధ్యాయుల పోస్టుల ఖాళీగా ఉండేవని ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియలో అవి 491 సంఖ్య కి పెరిగినట్లు ఆయన తెలిపారు.

ఈ విషయాన్ని ముందుగానే విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారికి జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ గారి ల దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. 2025 డీఎస్సీ లో ఎంపికైన ఉపాధ్యాయుల పోస్టింగులో ఉమ్మడి అనంతపురం జిల్లాకు 755 మంది ఉపాధ్యాయులను కేటాయించగా అందులో 247 మంది ఉపాధ్యాయులను రాయదుర్గం నియోజకవర్గంకు నియమించడం హర్షదాయకమని ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన ఇవ్వాలనదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పంమన్నారు. రాయదుర్గం ప్రాంతం దృష్టిలో ఉంచుకొని పోస్టుల సర్దుబాటులో మరి కొంతమందిని ఉపాధ్యాయులను కేటాయిస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కాలు శ్రీనివాసులు తెలిపారు. అంతేకాకుండా 2026 డీఎస్సీ నోటిఫికేషన్ లో కూడా ఎంపికైన ఉపాధ్యాయుల పోస్టింగుల్లో మరి కొంతమందిని రాయదుర్గం నియోజకవర్గంకు ఉపాధ్యాయులను నియమిస్తామని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద గారు చెప్పినట్లు ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు. నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు సరికొత్త పద్ధతిలో మా విద్యార్థులకు విద్యా బోధన చేసి మంచి భవిష్యత్తు ఇవ్వాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగవల్లి వెంకటేశులు రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఉండాల హనుమంత రెడ్డి మండల టిడిపి కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి ఎంపీటీసీ సభ్యులు తలారి గంగాధర తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

# పెద్దొడ్డి గ్రామపంచాయతీలో లోపించిన పారిశుద్ధ్యం

**గుత్తి, అక్టోబర్ 13:**
గుత్తి మండల పరిధిలోని పెద్దొడ్డి గ్రామపంచాయతీలో పరిశుద్ధం పనులు లోపించాయి. దీంతో గ్రామానికి చెందిన పలువురు విష జ్వరాల బారిన పడి ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్నారు. గ్రామానికి చెందిన ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు గ్రామంలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించడంలో తీవ్రమైన నిర్లక్ష్యం వహిస్తున్నారు అన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గ్రామపంచాయతీ పరిధిలో దాదాపుగా వందలాది కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. గ్రామపంచాయతీ పరిధిలోని ప్రధాన రోడ్ల పైన వారాల తరబడి మురికి నీరు ప్రవహిస్తున్న వాటిని తొలగించడంలో పంచాయతీ అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అందులో భాగంగానే గ్రామం నడిబొడ్డున



పెద్దోడి గ్రామపంచాయతీలో డ్రైనేజీలో నెలల తరబడి పేరుకుపోయిన చెత్తాచెదరం



పెద్దొడ్డిలో నడివండిపై ప్రవహిస్తున్న మురికి నీరు

గల డ్రైనేజ్ అని కొన్ని నెలలుగా శుభ్రం చేయకపోవడంతో గ్రామంలో చెత్తాచెదారం పేరుకుపోయి డ్రైనేజీల నుండి పెద్ద ఎత్తున తీవ్రదుర్గంధాన్ని వెదజల్లుతున్నాయి. దీంతో ఆ ప్రాంతంలో నివాసమున్న కుటుంబాలు పలువురు శ్వాస కోస వ్యాధులతో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. ఇటీవల వాతావరణం లో చోటు చేసుకున్న మార్పుల కారణంగా ఇప్పటికే గ్రామంలో అనేకమంది విష జ్వరాలు బారిన పడి పట్టడం ప్రభుత్వ ఆసుపత్రి లో చేరుతున్నారు. మరికొందరు పట్టణంలోని ఆర్ఎంపీ వైద్యుల వద్ద మరియు ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్నారు. గ్రామపంచాయతీ పరిధిలో నెలలుగా పేరుకుపోయిన చెత్తాచెదరని తొలగించేందుకు గ్రామపంచాయతీ అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## తాడిపత్రి మార్కెట్ యార్డ్ చైర్మెన్‌గా

# భూమా నాగరాగిణి ప్రమాణ స్వీకారం

### ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి..

**తాడిపత్రి అక్టోబర్ 13:**
తాడిపత్రి మార్కెట్ యార్డ్ చైర్మెన్‌గా భూమా నాగరాగిణి, నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం సోమవారం అట్టహాసంగా సాగింది. స్థానిక మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి హాజరై, మార్కెట్ యార్డ్ చైర్మన్ గా తాడిపత్రి పట్టణానికి చెందిన భూమా నాగరాగిణి, వైస్ చైర్మన్‌గా యాడికికి చెందిన పరిమి శ్రీహరిలతో పాటు మరో 13మందితో మెంబర్లుగా ప్రమాణస్వీకారం చేయించారు. ఈసందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా భూమా నాగరాగిణిని అందరూ వద్దన్నారని, తనకు నమ్మకం ఉన్నందుకే ఎంపిక చేశానని తెలిపారు. అంతేకాకుండా యంగ్ ఎనర్జిటిక్ ఉమెన్ ఏమైనా సాధించే సత్తా ఆమెకు ఉందన్నారు. గతంలో మార్కెట్ యార్డ్ లాభాలలో ఉండేదని ప్రస్తుతం లేదన్నారు. కానీ తాడిపత్రి మార్కెట్ యార్డును నెంబర్ వన్ చేసి తీరుతానన్నారు. ఇది కేవలం పదవి అనుకోకుండా బాధ్యతగా చేయాలని, మీకు తోడుగా తాను ఉంటానని నూతన కమిటీకి మునిసిపల్ చైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి సూచించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులందరికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. మార్కెట్ యార్డ్ చైర్మెన్ భూమా నాగ రాగిణి మాట్లాడుతూ తమపై నమ్మకం నుంచి పదవి, బాధ్యతలు అప్పగించిన శాసనసభ్యుల జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రమాణస్వీకారానికి నియోజకవర్గ వ్యాప్తంగా టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మార్కెట్ యార్డ్ చైర్మెన్ భూమా నాగ రాగిణిని సత్కరిస్తున్న జేసీ ప్రభాకర్ రెడ్డి



మార్కెట్ యార్డ్ చైర్మెన్, వైస్ చైర్మన్‌లతో జేసీ ప్రభాకర్ రెడ్డి

# ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ముందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ధర్నా

**గుత్తి, అక్టోబర్ 13:**
గుత్తి పట్టణంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ముందు సోమవారం వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో నకిలీ మద్యం అమ్మకాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. గుత్తి పట్టణ మండల కన్వీనర్లు కె. మధుసూదన్ రెడ్డి గంగరాజు యాదవ్ ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతిరెడ్డి , ు మున్సిపల్ చైర్మన్ వన్నూర్ బి,ఎంపీపీ గండ్లపాటి విశాలాక్షి ,మాజీ జడ్పీటీసీ ప్రవీణ్ కుమార్ యాదవ్, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు వరలక్ష్మీ యాదవ్ మాజీ కన్వీనర్లు హుసేన్ పిరా గోవర్ధన్ రెడ్డి, మరియు జిల్లా మహిళ నాయకురాలు డా.శాంతిప్రియ,తోట శ్రీదేవి ,టౌన్ మహిళ కన్వీనర్ హేమలత రెడ్డి రాష్ట్ర జిల్లా సీనియర్ నాయకులు కాజామైనుద్దీన్,రంగారెడ్డి,గురుప్రసాద్ యాదవ్,సుభాష్ రెడ్డి,వైపి బాబు,రంగస్వామి,రాజశేఖర్ రెడ్డి,ఫాయాజ్, ఆంధ్ర రాష్ట్ర%శీ% వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం పెద్దల సహకారంతో కల్తీ మద్యం ప్రతి వైన్ షాపులో పుష్కలంగా లభిస్తుందని దాన్ని సేవించిన ప్రజలు అనారోగ్యంతో, మృత్యువాత పడుతున్నారు.అన్ని ప్రజల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతున్నారని. కల్తీ మద్యమును అరికట్టే విధంగా ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోర్టు ఎక్సైజ్ వినతిపత్రం అందజేశారు, రాష్ట్రంలో జరుగుతున్న కల్తీ మద్యం తయారీలో సూత్రదారులు, పాత్రదారులను వెంటనే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో . ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్లు వాల్మీకి శివరాం, వరదరాజులు, రమణ, నరేష్, దస్తగిరి, హమ్మలి రామంజి, రమేష్ రెడ్డి, సర్పంచులు వైఎస్ఆర్సిపి కార్యర్తలు పాల్గొన్నారు.



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్ఆర్సిపి నాయకులు



ఎక్సైజ్ సీఐకి వినతిపత్రం అందజేస్తున్న వైసిపి నాయకులు

# అండర్ గ్రౌండ్ రైల్వే బ్రిడ్జిలతో అవస్థలు

### వాహనచోదకుల అగచాట్లు..

**గుత్తి, అక్టోబర్ 13:**
గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో రైల్వే అధికారులు నిర్మించిన అండర్ గ్రౌండ్ రైల్వే బ్రిడ్జీలతో వాహన చోధకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైల్వేలను ప్రగతి పథంలో నడిపించే క్రమంలో రైల్వే శాఖ ఉన్నత అధికారులు గుంటకల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో రైళ్ల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడడంతో పాటు ఆయా మార్గాల మధ్య గల రైల్వే గేట్లను తొలగించి సిబ్బందిని తగ్గించే క్రమంలో రైల్వే శాఖ ఉన్నతాధికారులు అండర్ గ్రౌండ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ బ్రిడ్జిల ద్వారా రైలు మార్గానికి అటు ఇటు వైపున గల గ్రామాల ప్రజలు ప్రత్యేకించి ఆలయ మార్గాలు ఉన్న తమ వాహనాలను నడుపుకునే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురుస్తున్న వరుస వర్షాల కారణంగా గుంతకల్ డివిజన్ పరిధిలోని గుత్తి అనంతపురం ధర్మవరం పెనుగొండ సెక్షన్లతోపాటు తాడిపత్రి కొండాపురం ముద్దనూరు నందలూరు కోడూరు తదితర ప్రాంతాల్లో గల అండర్ గ్రౌండ్ రైల్వే బ్రిడ్జిల క్రింద నుండి గ్రామానికి అటువైపు మరియు ఎటువైపున గల గ్రామాల ప్రజలు వ్యవసాయ పనుల నిమిత్తం మరియు ఇతర అత్యవసరపల్లి సమయంలో బ్రిడ్జిల కింద నుండి వెళుతున్న సమయంలో వాహనాలు బ్రిడ్జి కింద నిలబడిపోయిన నీటిలో ఇరుక్కుపోతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా అనేక ప్రాంతాల్లోని అండర్ గ్రౌండ్ కూడా రైల్వే బ్రిడ్జిల్లో పెద్ద ఎత్తున నీటి నిలువలు పేరుకుపోయాయి. వాటికి తొలగించాల్సిన రైల్వే శాఖ ఉన్నతాధికారులు ప్రేక్షకు పాత్ర వహిస్తున్నాడు పై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులు మాత్రం తమ అవసరాలు నిమిత్తము ఆదాయ వనరులను పెంచుకునే క్రమంలో సిబ్బందిని తగ్గించేందుకు రైల్వే గేట్లను ఎత్తివేసి అండర్ గ్రౌండ్ బ్రిడ్జిలను నిర్మించారు. అయితే డివిజన్ పరిధిలోని అనేక ప్రాంతాల్లో గల అండర్ గ్రౌండ్ రైల్వే బ్రిడ్జిల్లో పేరుకుపోయిన నీటి నిలువలను తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంతాలకు చెందిన గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



గుంతకల్ డివిజన్ పరిధిలోని రైల్వే స్టేషన్ సమీపంలో అండర్ గ్రౌండ్ రైల్వే బ్రిడ్జి వర్షం నీటిలో ఇబ్బందిగా కదులుతున్న వద్ద చక్ర వాహనం, ఆటో

# అవినీతికి పాల్పడిన యానిమేటర్ తిమ్మరాజును తొలగించండి

### పూర్తిస్తాయి విచారణ చేపట్టాలి.. తహసీల్దార్‌కు మహిళా సంఘం సభ్యుల వినతిపత్రం ..

**రొళ్ల, అక్టోబర్ 13 :**
మండల పరిధిలోని గిడ్డబొమ్మనహళ్లి గ్రామానికి చెందిన యానిమేటర్ తిమ్మరాజు మహిళా సంఘం సభ్యులను మోసం చేసి తాము చెల్లించిన నగదు బ్యాంకులో జమా చేయకుండా సొమ్మును కాజేశాడని అతనిని వెంటనే యానిమేటర్ విధుల నుంచి తొలగించి స్వాహా చేసిన మొత్తాన్ని రికవరీ చేయించాలని డిమాండ్ చేశారు. 15 మంది సభ్యులం కలిసి మారుతి మహిళా సంఘం,ధనలక్ష్మి మహిళా సంఘాలను ఏర్పాటు చేసుకొని సంఘం ద్వారా లోన్లు తీసుకుంటూ,దానిని వడ్డీతో సహా సక్రమంగా సమావేశంలో యానిమేటర్ కు చెల్లిస్తూ వస్తున్నారు.గత రెండు సంవత్సరాల క్రితం ఈ రెండు సంఘాల యానిమేటర్ తిమ్మరాజు,బ్యాంకు ద్వారా రుణాలు మంజూరు అయినాయని మీ సంఘం ద్వారా 4 లక్షలు నేను అప్పుతీసుకొని అసలు వడ్డీతో సహా బ్యాంకుకు చెల్లిస్తానని సభ్యులను నమ్మించాడు. చివరికి ఆ సొమ్ముకి తనకు ఎటువంటి సంబంధం లేదని సభ్యుల పైన దౌర్జన్యం చేశాడు.ఈ విషయం తెలుసుకున్న సభ్యులు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షేక్షావలికి అదేవిదంగా పోలీస్ స్టేషన్లో ఎ ఎస్ ఐ హీదాయాతుల్లా కు ఫిర్యాదు చేసి తమకు న్యాయం చేయాలని సభ్యులు డిమాండ్ చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళా సంఘాల పరిస్థితి కూడా ఇలాగే ఉంటుందని. సభ్యులు వాపోతున్నారు. నిధులు స్వాహా చేసిన యానిమేటర్ నుంచి స్వాహా చేసిన మొత్తాన్ని రికవరీ చేయించేలా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని అతనిపై కఠినచర్యలు తీసుకోవాలని మహిళా సంఘ సభ్యులు కోరారు..



తహసీల్దార్ షేక్షావలికి వినతిపత్రం అందిస్తున్న మహిళా సభ్యులు

# ప్రధాని పర్యటనకు 7,500 మంది పోలీసులతో బందోబస్తు

### 200 సిసి కెమెరాలతో గట్టి నిఘా.. డ్రోన్ల ఎగురవేతపై నిషేధం.. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్..

**ఆదోని, సెప్టెంబర్ 13:**
ప్రధాని మోదీ కర్నూలు పర్యటన నేపథ్యంలో 7,500 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. సోమవారం కర్నూలులోని పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలల సమీపంలో పసుపుల రోడ్డులో ఉన్న యువిఆర్ కన్వెన్షన్ హాల్ లో బందోబస్తు నిమిత్తం విచ్చేసిన పోలీసు అధికారులకు బ్రీఫింగ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పార్కింగ్ ప్రదేశాలు, బహిరంగ ప్రదేశం, రూట్ డైవర్షన్స్ గురించి వివరిస్తూ జియో గ్రాఫికల్ మ్యాప్‌ను చూపిస్తూ మాట్లాడారు. అడిషనల్ ఎస్పీ స్థాయి నుండి ఎస్సై ర్యాంకు అధికారులు ఆయా సెక్టార్ ఇంచార్జ్ ఐపియస్ ల దగ్గర విధులు నిర్వహించాలన్నారు. బహిరంగ సభ ప్రదేశం వద్ద ఏడుగురు ఎస్పీ స్థాయి అధికారులను కేటాయించామన్నారు. ప్రధాన మంత్రి గారికి భద్రత పరంగా అత్యంత భద్రత ఉంటుందన్నారు. ప్రధాన మంత్రి బహిరంగ సభకు దగ్గరగా ఉన్నప్పుడు గాని, బహిరంగ సభ నుండి వచ్చే,వెళ్లే సమయంలో బందోబస్తు విధులు నిర్వహించే పోలీసులు ఫోటోలు, విడియోలు తీయరాదన్నారు.
డిజిపి కంట్రోల్ రూమ్ నుండి 200 సిసి కెమెరాల నిఘా ఉంటుందన్నారు. సుమారు 7,500 మంది పోలీసులను బందోబస్తు విధులకు కేటాయించామన్నారు. అందరూ బాధ్యతగా పని చేయాలన్నారు. ఎయిర్ పోర్టు దగ్గర , బహిరంగ సభ, పబ్లిక్ గ్యాలరీలు , పార్కింగ్ ప్రాంతాల దగ్గర అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానితులు కన్పిస్తే వెంటనే పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల నుండి 7 వేల బస్సులలో ప్రజలు బహిరంగ సభకు వస్తారని అన్నారు. ఇందులో 3 వేల బస్సులు ఆర్ టి సి కి చెందినవి , 4 వేల ప్రవేట్ బస్సులలో ప్రజలు ప్రధానమంత్రి బహిరంగ వస్తారన్నారు. ప్రధాన మంత్రి పర్యటన ప్రాంతాలలో రేపటి( అక్టోబర్ 14 వతేది) నుండి అక్టోబర్ 16 వ తేది వరకు కర్నూలు సబ్ డివిజన్ లో ఎగిరే డ్రోన్లను నిషేధించినట్లుగా ప్రకటించామన్నారు. భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేసేందుకు గట్టి చర్యలు చేపట్టామన్నారు. డ్రోన్ కెమెరాలను ఎవరూ కూడా వినియోగించరాదన్నారు. ఎవరైనా పోలీసుల నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఆయా జిల్లాల నుండి వచ్చిన ట్రైనీ ఐపియస్ లు , అడిషనల్ ఎస్పీలు , డిఎస్పీలు , సిఐలు, ఆర్ ఐలు ఎస్సైలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్


హాజరైన అధికారులు

# బదిలీపై వెళ్లొద్దు సారూ..

### విద్యార్థుల కన్నీటి వీడ్కోలు..

**పెద్దకడబూరు, అక్టోబర్ 13 :**
పెద్దకడబూరు మండల పరిధిలో ముచ్చుగిరి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు బెస్త వీరేష్ కు సాధారణ బదిలీల్లో భాగంగా పెద్దకడబూరు మండలం గంగులపాడు గ్రామానికి బదిలీ వచ్చింది. ఈ విషయం అక్కడి విద్యార్థులకు తెలిస్తే విద్యార్థులు ఎక్కడ బాధపడతారోనని ఉపాధ్యాయులు వీరేష్, అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఆ విషయం తెలియ నివ్వకుండా కొన్ని రోజులు దాచి పెట్టారు. అయితే సోమవారం ప్రభుత్వ నిబంధల ప్రకారం ఉపాధ్యాయుడు వీరేష్ రిలీవ్ కావాల్సి ఉండడంతో విషయం కాస్తా విద్యార్థులు తెలిసింది. దీంతో పాఠశాలలోని విద్యార్థులు ఉపాధ్యాయుడిని చుట్టుముట్టి మమ్ములను వదిలి వెళ్లొద్దు సారూ.. నీ కోసం ప్రాణాలైనా ఇస్తామంటూ విద్యార్థులు ఏడవడం మొదలు పెట్టారు. విద్యార్థులు చూపిన ప్రేమానురాగాలకు ఉపాధ్యాయుడు సైతం కన్నీటి పర్యాంతమయ్యాడు. నేను ఎక్కడికి వెళ్లనని రోజు మన పాఠశాలకే వస్తానని విద్యార్థులకు నచ్చజెప్పి కాసేపు వారిని ఓదార్చి రోజు మాదిరిగా పిల్లలతో గడిపి కన్నీటి పార్యాంతమవుతూ వచ్చారు. పాఠశాలలో చదువుతున్న 4వ తరగతి విద్యార్థి హరికృష్ణ సారూ... నీ కోసం ప్రాణాలు ఇస్తానంటూ రాసిన లేఖ అందరిని ఆశ్చర్యపరచింది. ఆ ఉపాధ్యాయుడు పిల్లలపై చూపిన ప్రేమానురాగాలు, చెప్పిన చదువును చూసి అభినందిస్తున్నారు.


బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు వీరేష్ పట్టుకుని ఏడుస్తున్న విద్యార్థులు



విద్యార్థులతో ఉపాధ్యాయుడు బెస్త వీరేష్


మెగా జాబ్‌మేళా కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

# నేడు ఆదోనిలో మెగా జాబ్ మేళా

**ఆదోని, అక్టోబర్ 13:**
ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థఆధ్వర్యంలో ఆదోనిలో మంగళవారం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఆనంద్ రాజకుమార్ తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైఎంకె స్కూల్ క్యాంపస్‌లో జాబ్‌మేళా జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే పార్థసారథి ఇటీవల మెగా జాబ్ మేళా పోస్టల్ ఆవిష్కరించారన్నారు. ఈ మేళాను యువత నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మేళాకు 11 బహుళ జాతి కంపెనీలు వస్తాయన్నారు. నిరుద్యోగ యువత ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు.



# మంత్రి కొల్లు రవీంద్రని కలిసిన పరిటాల శ్రీరామ్

**బత్తలపల్లి, అక్టోబర్ 13:**
ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ని కలిశారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం సాయంత్రం మంత్రితో శ్రీరామ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఇరువురు నేతలు పలు అంశాల గురించి చర్చించారు. రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలకు సంబంధించిన పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వాటిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. ఆ తర్వాత మంత్రి కుటుంబసభ్యులు యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు.

# బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

### బోయ వాల్మీకి సమితి నాయకులు..

**పెద్దకడబూరు, అక్టోబర్ 13 :**
వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని, దీనిపై ఈ నెల 16న కర్నూలు జిల్లాలో జరిగే బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రకటన చేయాలని బోయ వాల్మీకి సమితి తాలూకా అధ్యక్షులు బోయ శేఖర్, మండల అధ్యక్షులు బోయ లక్ష్మన్న డిమాండ్ చేశారు. సోమవారం పెద్దకడబూరులో వారు మాట్లాడుతూ కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దీనిపై ప్రధాని నరేంద్ర మోదీపై ఒత్తిడి తెచ్చి వాల్మీకులకు న్యాయం చేయాలని కోరారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విషయంలో పాలకులు చొరవ చూపడం లేదన్నారు. వాల్మీకులను కేవలం ఎన్నికల సమయంలో ఓట్లు వేసే యంత్రాలుగా మాత్రమే వాడుకొంటున్నారని విమర్శించారు. 2019 ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ బోయ వాల్మీకులను ఎస్టీలుగా గుర్తిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు 2014లోనే బోయ వాల్మీకిల్ని ఎస్టీల జాబితాలో చేరుస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారన్నారు. ఆ బిల్లు కేంద్రం వద్ద కాగితాలుగానే పరిమితమయ్యాయని ఆరోపించారు. ఎస్టీలుగా గుర్తింపు పొందే విషయంలో వాల్మీకుందరూ ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.


బోయ వాల్మీకి సమితి నాయకులు

# కర్నూలుకు రండి

### ప్రధానికి, సీఎం ఆహ్వానం

**ఆదోని అక్టోబర్ 13:**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు టిడిపి ఎంపీలు కర్నూలు పర్యటనకు ప్రధాని నరేంద్ర మోడీని ఆహ్వానించారు. విమానంలో ఢిల్లీకి చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో రాష్ట్ర రాజకీయాలు, నిధుల విడుదల ఇతర అంశాలను ప్రధానమంత్రి దృష్టికి తీసుకుని వచ్చారు. అనంతరము జిఎస్టి తగ్గింపు సందర్భంగా కర్నూల్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ప్రధాని రావాలని చంద్రబాబు నాయుడు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి కి శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని ప్రధానమంత్రి కి అందజేశారు.
ఈనెల 16వ తేదీన ప్రధానమంత్రి బహిరంగ సభ కర్నూల్ లో పెద్ద ఎత్తున నిర్వహించడానికి తెలుగుదేశం పార్టీ, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్ర మంత్రివర్గమంతా కూడా కర్నూలుకు వచ్చి ఎప్పటికప్పుడు ఏర్పాట్లు గురించి అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు. మంత్రులు వయ్యాకుల కేశవ్, నారాయణ, జనార్దన్ రెడ్డి, టీజీ భరత్, తదితరులు ప్రధాని ఏర్పాట్లను గురించి వివరాలు సేకరిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటనను విజయవంతం చేయాలని కోరుతున్నారు. కర్నూలు, నంద్యాల, జిల్లాలలో ఇప్పటికే తెలుగుదేశం నాయకులు ప్రధాని పర్యటనను ఒక సవాలుగా తీసుకుని పెద్ద ఎత్తున సభలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. తెలుగుదేశం నాయకులు ప్రధాని సభలో పాల్గొనే కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తున్నారు. పోలీస్ అధికారులు 7,500 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్ ప్రకటించారు. అంతేకాకుండా 200 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. నన్నూరు గ్రామం సమీపంలో ఉన్న రాగ మయూరి హెూటల్ సమీపంలో ఉన్న మైదానంలో నరేంద్ర మోడీ బహిరంగ సభ వేదిక కానుంది. ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నారు. తెలుగుదేశం నాయకులు నరేంద్ర మోడీకి తమ బల ప్రదర్శన చూపించడానికి కార్యకర్తలను పెద్ద ఎత్తున తరలిస్తున్నారు.


ప్రధాని మోడీతో సమావేశమైన ముఖ్యమంత్రి చంద్రబాబు


కర్నూల్‌కు ప్రధానిని ఆహ్వానిస్తూ జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

# ఒంగోలు జాతి ఆవుల వేలంపాట వాయిదా వేయాలి

### బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు యస్, విష్ణు వర్ధన్ రెడ్డి..

**బత్తలపల్లి, అక్టోబర్ 13:**
గుంటూరులో మంగళవారం జరగబోయే ఒంగోలు జాతి ఆవుల వేలంపాటను కనీసం ఒక నెల వాయిదా వేయాలని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు యస్, విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు. ఆ జాతి ఆవులు మనం రక్షించాలన్నారు. అధికారులు అనాలోచితంగా వ్యాపార ధోరణిని అనుసరిస్తున్నారని, ఇది సిగ్గుచేటు అన్నారు. అధికారులు ఇచ్చిన వేలం ప్రకటన మార్పు చేయాలన్నారు. విక్రయం గోవధశాలలకు కాకుండా నిజమైన రైతులకే జరగేలా చూడాలన్నారు. ఒంగోలు జాతి ప్రత్యేకత, విలువను కాపాడటం మనందరి బాధ్యత ఉంది అని గుర్తించాలన్నారు.
ప్రకటనలో "గోవధశాలలకు పంపిణీ చేయకూడదు" అనే నిబంధన లేకపోవడం దురదృష్టకరం అన్నారు. ప్రభుత్వం, అధికారులు వెంటనే తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# రైతులకు డ్రోన్లు పంపిణీ

### ఎమ్మెల్యే డాక్టర్ బివి జయ నాగేశ్వర్ రెడ్డి ..

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 13:**
గోనెగండ్ల మండలం హెచ్.కైరవాడి గ్రామంలో ఇద్దరు రైతులకు 80 శాతం రాయితీతో రూ.10 లక్షల విలువ గల వ్యవసాయ డ్రోన్లను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అందజేశారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని ఎమ్మెల్యే తెలిపారు. రైతులకు రాయితీలపై డ్రోన్లు సరఫరా చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.


రైతులకు డ్రోన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ బివి జయ నాగేశ్వర్ రెడ్డి

# ప్రధాని పర్యటన విజయవంతం చేయండి

**కౌతాళం, అక్టోబర్ 13:**
ప్రధాని కర్నూలు జిల్లా పర్యటన విజయవంతం చేయాలని అధికారులు, నాయకులు కోరారు. ఈ మేరకు మండల కేంద్రలోని రైతు భరోసా కార్యాలయంలో అధికారులు, కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌతాళం సింగిల్ చైర్మన్ అల్లూరి వెంకటపతిరాజు, కౌతాళం టౌన్ అధ్యక్షులు నీలి డాక్టర్ రాజానంద్, సీనియర్ నాయకులు అడివప్ప టి.బి. పి చైర్మన్ టిప్పుసుల్తాన్ , తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ నాయుడు , మండల అధికారి రాజేంద్ర ప్రసాద్, కూటమి పార్టీ నాయకులు చౌదరి బసవరాజు, కురువ వీరేష్, రామలింగ అన్న, ముకన్న, గిరి, కకమ్ రామంజి మల్లయ్య, జనసేన రామాంజినేయులు, తిక్కయ్య, నరసన్న, చిరంజీవి, శంకర్, గణేష్ కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.


సూపర్ జీఎస్టీ సేవింగ్స్ గురించి మాట్లాడుతున్న తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్ నాయుడు



సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అల్లూరి వెంకటపతి రాజు. పాల్గొన్న కూటమి నాయకులు

# నకిలీ మద్యంపై 'అనంత' వైసీపీ రణభేరి

### ఎక్సైజ్ శాఖ డీసీ వచ్చేవరకు కదిలేదే లేదు..

**అనంతపురం రూరల్, అక్టోబర్ 13 :**
నకిలీ మద్యం తయారీని ఒక పరిశ్రమాలా మార్చి, దానిని రాష్ట్ర వ్యాప్తంగా సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలు హరిస్తున్న టీడీపీ నాయకుల వైఖరి.. కూటమి ప్రభుత్వం మద్యం విధానాలకు వ్యతిరేకంగా అనంతపురం నగరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. వైసీపీ జిల్లా కార్యాలయం నుంచి ర్యాలీ చేపట్టిన నాయకులు, కార్యకర్తలు నగరంలోని ప్రకాష్‌రోడ్డులో ఉన్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయం వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ కార్యాలయానికి వచ్చేవరకు ధర్నా విరమించేది లేదని వైఎస్ఆర్సిపి శ్రేణులు భీష్మించాయి.



# ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా విశాఖ సదస్సు

**అమరావతి, అక్టోబర్ 13 :**
రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు ఆకట్టుకోవడం, ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచుకోవడంతో పాటు సరికొత్త ఆలోచనలకు సీఐఐ భాగస్వామ్య సదస్సు వేదిక కావాలని అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ఆంధ్రప్రదేశ్‌ను భారత ఆర్థిక, సాంకేతిక ప్రగతిలో అగ్రగామిగా ప్రతిష్ఠించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. విశాఖపట్నంలో నవంబర్ 14, 15 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించతలపెట్టిన సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ సన్నాహకాలపై సచివాలయంలో సోమవారం అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సీఐఐ సదస్సుకు ముఖ్య అతిధిగా ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించాలని నిర్ణయించినట్టు సీఎం తెలిపారు. అలాగే వివిధ దేశాల వాణిజ్య మంత్రులను, లీడింగ్–గ్లోబల్ సీఈవోలను ఆహ్వానించాలని నిర్దేశించారు. దేశ, విదేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు, పాలసీ థింకర్లు, అకడమిక్స్‌కు సదస్సులో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్లోబల్ టెక్ ట్రాన్సఫర్మేషన్, గ్లోబల్ ట్రస్ట్ పెంచుకోవడం, గ్లోబల్ ట్రేడ్‌లో దేశం వాటా పెరగడం సదస్సు లక్ష్యంగా ఉండాలని సూచించారు. అతిథులకు అన్ని సౌకర్యాలతో ఆతిథ్యం ఇచ్చేలా ఏర్పాట్లు చేయాలని, విశాఖ నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దాలని చెప్పారు.
'గ్రీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది. అలాగే గూగుల్ వంటి అంతర్జాతీయ సాంకేతిక దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయి. రాష్ట్రం త్వరలోనే కృత్రిమ మేధస్సు, ఇన్నోవేషన్ హబ్‌గా మారనుంది.



# హిందీలోకి సంక్రాంతికి వస్తున్నాం

తెలుగు బ్లాక్‌బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం' ఇప్పుడు బాలీవుడ్‌లో రీమేక్ కానుందంటూ నెట్టింట పలు వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. విక్టరీ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రల్లో అనీల్ రావిపూడి తెరకెకక్కించిన సంక్రాంతికి వస్తున్నాం చిత్రం గత సంక్రాంతి 2025 సందర్భంగా విడుదలై భారీ విజయాన్ని అందుకుంది . దిల్ రాజు నిర్మించిన ఈ సినిమా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లతో ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. ఈ క్రమంలో చిత్రాన్ని బాలీవుడ్‌లో రీమేక్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు దిల్ రాజు. బాలీవుడ్ రీమేక్ స్టార్ అక్షయ్ కుమార్‌తో సంప్రదింపులు కూడా చేస్తున్నట్టు టాక్ నడుస్తుంది. అక్షయ్ కుమార్ ఇప్పటికే 'భూల్ భులయ్యా 2', 'రౌడీ రాథోర్', 'లక్ష్మీ' వంటి దక్షిణాది రీమేక్‌లతో హిట్ ట్రాక్‌లో ఉన్నారు. అయితే ఇటీవల వరుస ఎ÷-లాపులతో అక్షయ్ కుమార్ కెరీర్ ఒడిదుడుకుల్లో సాగుతోంది. ఈ సమయంలో ఆయన మళ్లీ సౌత్ ఇండస్ట్రీ సూపర్ హిట్ చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం' లాంటి కథను ఎంచుకుంటే సేఫ్ జోన్‌లో పడతాడని విశ్లేషకులు కూడా అంటున్నారు. బాలీవుడ్ ట్రేడ్ వర్గాల ప్రకారం, దిల్ రాజు ప్రస్తుతం ఈ సినిమాను హిందీలో నిర్మించేందుకు బాలీవుడ్ మేకర్స్‌తో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం . వెంకటేష్ చేసిన పాత్రకు అక్షయ్ కుమార్ సరైన ఎంపిక అని చాలా మంది భావిస్తున్నారు. తెలుగులో ఈ సినిమా విజయానికి కథ కంటే కూడా వెంకటేష్ టైమింగ్, కామెడీ టచ్, అనిల్ రావిపూడి మేకింగ్ ప్రధాన కారణాలుగా నిలిచాయి. అయితే బాలీవుడ్ ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా కథ, స్క్రీన్‌ప్లేలో మార్పులు చేయాల్సిన అవసరం ఉందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. అలాంటివి లేకపోతే , ఈ సినిమా డిజాస్టర్ అయ్యే అవకాశం ఉందని నెటిజన్ల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు..................................
............................................

# శ్రీవారిని దర్శించుకున్న కృతి శెట్టి



తిరుమల శ్రీవారిని సినీ నటి కృతి శెట్టి దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో ఆమె పాల్గొన్నారు. తితిదే అధికారులు ఆమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను కృతి శెట్టికి అందజేశారు. అలాగే తిరుమల శ్రీవారిని జూనియర్ ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీ ప్రణతి దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో నూతన వధూవరులు నార్నె నితిన్ దంపతులతో కలిసి స్వామివారి సేవలో ఆమె పాల్గొన్నారు. తితిదే అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను వారికి అందజేశారు.

# ఒక్క ముద్దు సన్నివేశం కూడా లేదు..




సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా రూపొందిన రొమాంటిక్ డ్రామా మూవీ 'తెలుసు కదా' రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలు. కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన ఈ సినిమాతో దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. ఈ మూవీ అక్టోబరు 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను సోమవారం విడుదల చేశారు ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అందులో టీమ్ పంచుకున్న విశేషాలివి. సిద్ధూతో రొమాంటిక్ సినిమా తీయాలనే ఆలోచన ఎలా వచ్చిందన్న ప్రశ్నకు ఈ కాన్సెప్ట్‌కు సిద్ధూ అయితేనే న్యాయం చేయగలరని అనిపించింది. ఈ సినిమా షూటింగ్ చాలా ఎంజాయ్ చేశాం అని దర్శకురాలు నీరజ కోన అన్నారు. మొదట చూపిన ప్రచార చిత్రాలకు ఇప్పుడు రిలీజ్ చేసిన వాటికి సంబంధం లేనట్లు ఉంది? కావాలనే అలాంటి పోస్టర్స్ రిలీజ్ చేశారా? అని అడగ్గా
కావాలని చేసింది కాదు. సినిమా ప్రారంభించినప్పటి నుంచి ప్రచార చిత్రాలు విడుదల చేస్తూ వచ్చాం అని సిద్ధూ అన్నారు. షూటింగ్ చేసే క్రమంలో కొన్ని మార్పులు చేశాం. అందుకే అలా డిఫరెంట్‌గా ఉన్నాయి. ట్రైలర్‌తో కథను చెప్పాలని అనుకున్నాం. దీపావళికి పోటీ చాలా ఉంది. ఆ సమయంలోనే విడుదల చేయడం రిస్క్ అనిపించడం లేదా? అంటే.. రిస్క్ ఉన్నచోటే విజయం ఉంటుంది. నా గత చిత్రం అనుకున్న స్థాయిలో అలరించలేకపోయింది. ఒక సినిమా నన్ను కింద పడేస్తే.. మరొకటి టాప్‌లో చేర్చుతుందని నమ్ముతాను. ఈ సినిమాలో పాత్ర 'టిల్లు' పాత్రను పోలి ఉందా? అని అంటే...దానికి, దీనికి సంబంధం ఉండదు. ఇందులో దానికి మించిన వినోదం ఉంటుందన్నారు. ఎప్పుడూ ఇద్దరు హీరోయిన్లతో మూవీ చేస్తున్నారని ఎందుకని అడిగితే...నేను ఇప్పటివరకూ ఇద్దరు హీరోయిన్లతో చేసింది ఒకే సినిమా 'కృష్ణ అండ్ హిజ్ లేడీ'. దానిలో ముగ్గురు హీరోయిన్లు ఉన్నారు. 'టిల్లు స్క్వేర్'లో అతిథి పాత్రలో మరో హీరోయిన్ ఉన్నారంతే. లవ్ స్టోరీ కాబట్టి దానికి తగినట్లే తెరకెక్కించారు. ఇందులో ముద్దు సన్నివేశాలు లేవు. ఒక్క ముద్దు సీన్ కూడా ఉండకూడదు అని కథ చెప్పినప్పుడే నీరజకు కండీషన్ పెట్టా. ఇది ఫ్యామిలీ మూవీ. ఇద్దరు హీరోయిన్లు, దర్శకురాలు, నిర్మాత.. అందరూ మహిళలే.. వాళ్లందరితో వర్క్ చేయడం సరదాగా అనిపించింది. రాశీ ఖన్నా అయితే క్లైమాక్స్‌లో నేను చేయను అని 40 నిమిషాలు సెట్ నుంచి వెళ్లిపోయింది. 'నా బాయ్‌ఫ్రెండ్ ఇలా చేస్తే నేను అంగీకరించను' అని పక్కకి వెళ్లి కూర్చొంది. ఇది కేవలం పాత్ర అని చెప్పి తీసుకొచ్చాను. సెట్‌లో 16 మంది మహిళలు ఉండేవారు. వాళ్లందరిలో నేను ఒక్కడినే ఉండేవాడిని. ఇకపోతే సినిమా అన్నాక.. డబ్బులు వస్తుంటాయి, పోతుంటాయి.. నాకు రికవరీ అనేది ఎమోషనల్‌గా కావాలి. ఫైనాన్షియల్‌గా కాదు. రవితేజతో గతంలో ఒక సినిమా ప్లాన్ చేశాం. కానీ, అది ఆగిపోయింది. ఒకవేళ మా ఇద్దరికీ సరిపోయే కథ ఉంటే కచ్చితంగా చేస్తాం అని సిద్ధూ అన్నారు.



# డిజైనర్ మనీష్ మల్హోత్ర ఇంట దీపావళి వేడుకలు

సినీ ప్రముఖులతో పాటు నీతా అంబానీ హాజరు భారతీయులు అత్యంత ఘనంగా జరుపుకునే పండగల్లో దీపావళి ఒకటి. ప్రస్తుతం ఈ పండగకి వారం రోజులే సమయం ఉండటంతో దేశవ్యాప్తంగా సంబరాలు మొదలయ్యాయి. ప్రజలు తమ ఇళ్లను అందంగా అలంకరించుకోవడం ప్రారంభించేశారు. వెలుగుల పండగను తమ కుటుంబ సభ్యులు, స్నేహితులతో జరుపుకునేందుకు సర్వం సిద్ధం చేసుకుంటున్నారు. ఇక బాలీవుడ్ ఇండస్ట్రీలో దీపావళి సందడి వారం ముందే వచ్చేసింది. తారలు పార్టీలంటూ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఎంజాయ్ చేస్తున్నారు. తాజాగా ప్రముఖ డిజైనర్ మనీశ్ మల్హోత్రా తన ఇంట్లో.. స్నేహితులు, కుటుంబ సభ్యులకు దివాళి పార్టీ ఇచ్చారు. ఈ పార్టీకి పలువురు బీటౌన్ తారలు హాజరై సందడి చేశారు. కరీనా కపూర్ , హేమ మాలినీ, జెనీలియా, కరణ్ జోహార్, రేఖ, ప్రీతి జింటా, అనన్య పాండే, కృతి సనన్, కాజోల్, అదితిరావ్ హైదరి, వాణీ కపూర్, సోనాక్షి సిన్హా, జహీర్ ఇక్బాల్, మలైకా అరోరా, సారా అలీఖాన్, ఖుషీ కపూర్, సుహానా ఖాన్ తదితరులు పార్టీకి హాజరయ్యారు. భారత్‌లోనే అత్యంత సంపన్నుడు ముకేశ్ అంబానీ కుటుంబం కూడా ఈ పార్టీలో మెరిసింది. నీతా అంబానీ, రాధిక మర్చంట్ దివాళీ పార్టీకి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక దుస్తుల్లో అందరినీ ఆకర్షించారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

# జై హనుమాన్ ఆలస్యం

'కాంతార చాప్టర్ 1'తో మళ్లీ ఒక్కసారి బాక్సాఫీస్‌ను శాసించిన కన్నడ స్టార్ రిషబ్ శెట్టి, ఇప్పుడు తన తదుపరి చిత్రం 'జై హనుమాన్' గురించి చేసిన కామెంట్స్‌తో హాట్ టాపిక్ అయ్యాడు. ఇప్పటికే భారీ అంచనాలు ఉన్న ఈ ప్రాజెక్ట్ కోసం అభిమానులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. అయితే, రిషబ్ చేసిన తాజా వ్యాఖ్యలతో ఫ్యాన్స్ కాస్త నిరాశలో ఉన్నారు. 'కాంతార చాప్టర్ 1' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రిషబ్ శెట్టి, తన తదుపరి ప్రాజెక్టుల గురించి స్పందించారు. 'చాప్టర్ 1 తర్వాత నేను చేస్తున్న సినిమా 'జై హనుమాన్'. ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహిస్తారు. ఈ సినిమా 2026 జనవరిలో సెట్స్‌పైకి వెళ్తుంది. ఆ తర్వాత నా డైరెక్షన్‌లో మరో సినిమా ఉంటుంది, అది రెండేళ్లలో వస్తుంది' అని ఆయన వెల్లడించారు. ఈ కామెంట్స్ విన్న తర్వాత అభిమానులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఇప్పటికీ షూటింగ్ ప్రారంభం కాలేదా? 2026 జనవరి అంటే సినిమా రిలీజ్‌కు ఇంకెన్నాళ్లు? అంటూ
అభిమానులు సోషల్ మీడియాలో ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. గతంలో 'జై హనుమాన్' సినిమా నుంచి రిషబ్ శెట్టి ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ అయినప్పుడు షూటింగ్ స్టార్ట్ అయిందన్న భావన అభిమానుల్లో ఏర్పడింది. కానీ ఆ ఫొటో కేవలం ఫోటోషూట్ మాత్రమేనని, అసలు షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందనే క్లారిటీ ఇప్పుడే వచ్చింది. 2026 జనవరిలో సెట్స్ పైకి వెళ్తే, పోస్ట్-ప్రొడక్షన్, గ్రాఫిక్స్, ప్రమోషన్స్ అన్నింటినీ కలుపుకుంటే ఈ సినిమా విడుదలకు కనీసం 2027 వరకు వేచి చూడాల్సి రావచ్చు అన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇదే గ్యాప్‌లో రిషబ్ శెట్టి దర్శకత్వం వహించే మరో ప్రాజెక్ట్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందనున్న ఈ చిత్రం, 'హనుమాన్' సినిమా సీక్వెల్ కావడంతో ఇప్పటికే భారీ బజ్‌ను సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద పెద్ద విజయం సాధించిన 'హనుమాన్' తర్వాత ప్రేక్షకులలో 'జై హనుమాన్'పై భారీ అంచనాలున్నాయి.




Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD .. PRGI No- APTEL/25/A2739, Cell- 9963496956, 7382712780.